VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : శనివారం, 29.08.2026

సంపుటి : 09 సంచిక : 81 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com



హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:
రక్షా బంధన్ సందర్బంగా కరీంనగర్ లో సోదరి శైలజ చే రాఖీ కట్టించుకొన్న కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

# సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన మంత్రి సీతక్క

- ఆదివాసి బిడ్డను ఈ స్థాయికి తీసుకురావడంలో సీఎం కృషి మరువలేనిది
- 12 ఏళ్లుగా సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కడుతున్నా: మంత్రి సీతక్క
- మంత్రులు, పార్టీ సీనియర్లు, ప్రముఖులకు, జర్నలిస్టులకు రాఖీ కట్టిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

రాఖీ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో జరిగిన రాఖీ వేడుకల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. తెలంగాణ అక్కచెల్లెళ్లకు, అన్నదమ్ములందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సోదరుడు సంతోషంగా, ఆనందంగా ఉండాలని ప్రతి ఆడబిడ్డ కోరుకుంటుందని, వారి రక్షణ కోసం కట్టే రాఖీ బంధం ప్రేమ, ఆప్యాయత, నమ్మకానికి ప్రతీక అని అన్నారు.తాను గత 12 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ



కడుతున్నానని మంత్రి సీతక్క తెలిపారు. ఒక ఆదివాసి బిడ్డగా, అడవి బిడ్డగా, మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన ఆడబిడ్డగా తనను ఈ స్థాయికి తీసుకురావడంలో సీఎం రేవంత్ రెడ్డి పాత్ర, కృషి ఎంతో ఉందని చెప్పారు.

▶ మిగతా 2లో

## మంత్రి జూపల్లికి రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

రాఖీ పండుగ సందర్భంగా పానగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు బ్రహ్మకుమారీలు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఆడపడుచుల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

## సచివాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష

- యాంత్రీకరణ పథకంలో ఇచ్చే పనిముట్లు ఖరారు
- ఈసారి సబ్సిడీ నిధులు నేరుగా రైతుల ఖాతాలలోకే
- ఎంప్యానెల్ లిస్టును పరిశీలిస్తున్న హాకా అధికారులు
- కేంద్ర ప్రభుత్వ ఫెర్టిలైజర్ యాప్‌లో వచ్చే సమస్యలను కేంద్ర అధికారులతో మాట్లాడి అదే రోజున పరిష్కరించాలి
- కేంద్ర ప్రభుత్వ యాప్‌పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి
- కాంప్లెక్స్ ఎరువులకు కూడా సబ్సిడీ ఇవ్వాలని కేంద్రాన్ని కోరిన మంత్రి తుమ్మల



2

- ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో వేగం పెంచాలి
- రైతులకు రెండు మూడు రోజుల్లోనే ఆయిల్‌పామ్ మొక్కలు అందేలా చర్యలు
- రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటును 2, 3 నెలలో పూర్తిచేయాలి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

## పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ టవర్స్

- క్యూర్ పరిధిలో అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ టవర్స్ లక్కీడ్రా
- 16 నియోజకవర్గాల్లో సుమారు 8 వేల ఫ్లాట్లకు లక్కీడ్రా
- రోజుకు నాలుగు నియోజకవర్గాల చొప్పున ప్రక్రియ
- పేదలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత రిజిస్ట్రేషన్.





- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

## తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాను లోక్ భవన్‌లో పరామర్శించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

గుండె సంబంధిత సమస్యతో అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం డిశ్చార్జ్ అయ్యి లోక్ భవన్‌కు చేరుకున్న గవర్నర్ గారిని ఈరోజు సాయంత్రం ఉప ముఖ్యమంత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసు కుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.

## రాయదుర్గ్ భూముల వేలంలో రికార్డ్

- ఎకరాకు రూ.266.53 కోట్లు.. రిజర్వ్ ధరపై 52.3 శాతం ప్రీమియం

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 28:**

హైదరాబాద్‌లోని రాయదుర్గ్ ప్రాంతంలో తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ (టీజీఐఐసీ) నిర్వహించిన తాజా భూముల వేలం భారీ స్పందనను లభించింది. రాయదుర్గ్ లోని 5.38 ఎకరాల విస్తీర్ణం కలిగిన ప్లాట్–పీ2ను ఎకరాకు రూ.269 కోట్ల ధరకు వేలం వేయగా.. మొత్తం రూ.1,447.22 కోట్ల ఆదాయం లభించింది. ఇదే క్రమంలో గత వారం నిర్వహించిన ప్లాట్–పీ1 వేలం కూడా అత్యంత భారీ ధరను నమోదు చేసింది. 5.25 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ ప్లాట్ ఎకరాకు రూ.264 కోట్ల ధర పలకగా..

2

## కర్ణాటకలోని హట్టి గోల్డ్ మైన్స్‌ను సందర్శించిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**కర్ణాటక వెలుతురు ఆగస్టు 28:**

- కర్ణాటకలోని హట్టి గోల్డ్ మైన్స్‌ను సందర్శించిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- యుటి ఓపెన్ కాస్ట్ గోల్డ్ మైన్‌ను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- మైన్ వ్యూ పాయింట్ నుండి బంగారం ముడి మట్టి వెలికితీత ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించిన భట్టివిక్రమార్క
- ఎంత లోతు నుంచి బంగారం ముడి సరుకు సేకరిస్తున్నారో అధికారులను అడిగి తెలుసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- బంగారం ఖనిజ గనికి సంబంధించిన సమగ్ర మ్యాప్‌లను లోతుగా పరిశీలించిన భట్టి విక్రమార్క
- గడిచిన 5 ఏళ్ల బంగారు ఉత్పత్తి వివరాలను డిప్యూటీ సీఎంకు నివేదించిన మైనింగ్ అధికారులు
- ఓపెన్ కాస్ట్ తో పాటు భూగర్భ (అండర్‌గ్రౌండ్) గని ఉత్పత్తుల వివరాలపై ఆరా తీసిన భట్టి విక్రమార్క
- యుటి ఓపెన్ కాస్ట్ గోల్డ్ మైన్ లో మొక్కను నాటిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- భట్టి విక్రమార్క వెంట సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ వెంకటేశ్వర్లు,

## విదేశాల్లో ఉన్నత విద్యకు బీసీ, ఈబీసీ విద్యార్థులకు సువర్ణావకాశం

- మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి పథకానికి సెప్టెంబర్ 1 నుంచి దరఖాస్తులు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

మహాత్మా జ్యోతిబా పూలే బీసీ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పిస్తోంది.2026 ఆగస్టు/సెప్టెంబర్ ఫాల్ సెషన్ కోసం దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ 1, 2026 నుంచి సెప్టెంబర్ 30, 2026 వరకు కొనసాగనుంది. ఈ విడతలో మొత్తం 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనుండగా, అందులో 250 మంది బీసీ విద్యార్థులు, 100 మంది ఈబీసీ విద్యార్థులు ఉంటారు. విదేశాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్/పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యా కోర్సులు అభ్యసిస్తున్న లేదా అభ్యసించాలనుకుంటున్న అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ సూచించింది.

**అర్హతలు:**

- కుటుంబ వార్షిక ఆదాయం అన్ని వనరుల నుంచి రూ.5 లక్షల లోపు ఉండాలి.

2

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు - పాల్గొన్న శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు అధ్యక్షతన, బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ ఆత్మీయ వేడుకల్లో బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అతిథిగా పాల్గొన్నారు. ఈ



8

సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు, మహిళా కార్యకర్తలు ఆయనకు ఆత్మీయంగా రాఖీలు కట్టి, పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గారి నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గారి అధికారిక నివాసంలో కుటుంబ సభ్యుల మధ్య వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ఆయన సోదరీమణులు రాణి, విమల రాఖీ కట్టి, ప్రేమాభిమానాలను చాటుకున్నారు. అలాగే మంత్రి సోదరులు పొన్నం అశోక్ గౌడ్, పొన్నం రవిచంద్రలకు కూడా సోదరీమణులు రాఖీలు కట్టారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, పొన్నం అశోక్ గౌడ్, పొన్నం రవిచంద్రలు తమ అక్కాచెల్లెళ్ల ఆశీర్వాదాలు తీసుకున్నారు. కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయంగా రాఖీ పౌర్ణమి వేడుక లను జరుపుకున్నారు.ఈ సందర్భంగా సోదర , సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమ, అనుబంధం, ఆప్యాయ తలకు రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందని మంత్రి



పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన మంత్రి సీతక్క

ఆయన అందించిన సహకారం, ప్రోత్సాహాన్ని ఎప్పటికీ మరువలేనని అన్నారు.ములుగు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, సమ్మక్కసారలమ్మ దీవెనలతో తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేస్తున్నానని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తనను ఇంతటి స్థాయికి తీసుకొచ్చిన ములుగు ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ప్రతి ఏడాది రాఖీ పండుగ సందర్భంగా ములుగు నియోజకవర్గ ప్రజలకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపే సంప్రదాయాన్ని కొనసాగిస్తానని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో జరిగిన రాఖీ వేడుకల్లో మంత్రి కొండా సురేఖతో పాటు కాంగ్రెస్ మహిళా నాయకులు, బ్రహ్మకుమారీలు, పలువురు మహిళలు సీఎం రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. వందలాది మంది మహిళలు రాఖీలు కట్టేందుకు వచ్చినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓపికగా అందరి నుంచి రాఖీలు స్వీకరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం నివాసంలో ఆయన వ్యక్తిగత సిబ్బంది, భద్రతా సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. తన హోదాను పక్కనపెట్టి సామాన్యులకు సైతం మంత్రి సీతక్క రాఖీలు కట్టడంతో వారంతా ఆనందం వ్యక్తం చేశారు. అంతకుముందు మంత్రి సీతక్క తన అధికారిక నివాసం ప్రజాభవన్‌లోనూ రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తన వ్యక్తిగత, భద్రతా సిబ్బందికి స్వయంగా రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యుల మాదిరిగా తనతో కలిసి పనిచేస్తున్న సిబ్బందితో ఆత్మీయంగా మెలిగిన మంత్రి.. వారి సేవలను అభినందించారు.ప్రజా జీవితంలో తనతో కలిసి పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ కార్పొరేషన్ చైర్‌పర్సన్లు, ఇతర ప్రముఖులకు కూడా మంత్రి సీతక్క రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ బంధం కేవలం అన్నాచెల్లెళ్ల మధ్య అనుబంధానికే పరిమితం కాదని, పరస్పర గౌరవం, నమ్మకం, ఆప్యాయత, ఒకరికి ఒకరు అండగా నిలిచే బంధానికి ప్రతీక అని అన్నారు.తనకు రాఖీలు కట్టిన మహిళా సిబ్బందికి మంత్రి సీతక్క నూతన వస్త్రాలను బహుమతిగా అందజేశారు. మహిళా సిబ్బందితో ఆప్యాయంగా మాట్లాడి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మహిళల శ్రమకు గుర్తింపు, గౌరవం, భద్రతతో కూడిన వాతావరణం ప్రతి చోటా ఉండాలని అన్నారు.రాఖీ పండుగ సందర్భంగా సీఎం నివాసం వద్ద మీడియా ప్రతినిధులకు కూడా మంత్రి సీతక్క రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మీడియా మిత్రులతో ఆత్మీయంగా మాట్లాడారు.రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి సీతక్క రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం వెల్లివిరియాలని, సోదర సోదరీమణుల బంధం మరింత బలపడాలని ఆకాంక్షించారు. మహిళలకు భద్రత, గౌరవం, సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## పేదల ఆత్మగౌరవానికి
# ప్రతీకగా ఇందిరమ్మ టవర్స్

హైదరాబాద్ మహానగరంలో నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తూ, వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హతే ప్రామాణికంగా, కులమతాలు , రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందని స్పష్టం చేశారు. క్యూర్ ప్రాంతంలో తొలి



విడతగా చేపడుతున్న ఇందిరమ్మ టవర్స్‌లో ఫ్లాట్ల కేటాయింపునకు అత్యంత పారదర్శకంగా లక్కీడ్రా నిర్వహిస్తున్నామని తెలిపారు. మీడియా, అర్హులైన లబ్ధిదారుల సమక్షంలో లక్కీడ్రా నిర్వహిస్తూ, మొత్తం ప్రక్రియను అన్ని సామాజిక మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని చెప్పారు.శుక్రవారం నాంపల్లి, కుత్బుల్లాపూర్, సికింద్రాబాద్, రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ ఫ్లాట్ల కోసం లక్కీడ్రా నిర్వహించారు. నాంపల్లి నియోజకవర్గంలోని రెడ్‌హిల్స్‌లో నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్ ఫ్లాట్ల కేటాయింపునకు వెట్ గార్డెన్స్‌లో, రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవుపల్లి పరిధికి సంబంధించి లక్ష్మీగూడలో నిర్వహించిన లక్కీడ్రా కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని డ్రా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈరోజు నుంచి ఈ నెల 31వ తేదీ వరకు 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుమారు 8 వేల ఫ్లాట్లకు లక్కీడ్రా నిర్వహిస్తున్నామని తెలిపారు. రోజుకు నాలుగు నియోజకవర్గాల చొప్పున లక్కీడ్రా ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 480 ఫ్లాట్లకు 600 మంది లబ్ధిదారులను లక్కీడ్రా ద్వారా ఎంపిక చేస్తామని మంత్రి వివరించారు. అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో తుది పరిశీలన నిర్వహిస్తారని, ఎంపికైన వారిలో ఎవరైనా అనర్హులుగా తేలితే మిగిలిన 120 మందిలోని అర్హులకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఈ విధానం ద్వారా అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ఈ నెల 13న కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన చేశారని మంత్రి గుర్తు చేశారు. అనంతరం రికార్డు సమయంలోనే 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి టెండర్లు పిలవడం, మరోవైపు లబ్ధిదారుల ఎంపిక కోసం లక్కీడ్రా నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వానికి గొప్ప విజయమని అన్నారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మరో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని, ఆయా నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం సెప్టెంబర్ 3వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని మంత్రి వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. ఇప్పటికే 2 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని చెప్పారు.ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు విడతల్లో అందిస్తోందని, చివరి విడత బిల్లుల చెల్లింపులు కూడా ప్రారంభమయ్యాయని వివరించారు.రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేసి, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. మరో పది రోజుల్లో రెండో విడత లబ్ధిదారుల ఎంపిక కూడా పూర్తయ్యే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు.ప్రభుత్వానికి డబ్బు కూడబెట్టుకోవడం కంటే పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా సొంత ఇంటిని అందించడం ముఖ్యమని అన్నారు. ఎకరం రూ.100 కోట్లు, రూ.200 కోట్లు, రూ.300 కోట్లు విలువ చేసే ప్రాంతాల్లోనూ పేద కుటుంబాలు గౌరవంగా జీవించాలి అని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ టవర్స్‌లో ఇల్లు పొందిన అర్హులైన లబ్ధిదారులకు ఒక్క పైసా ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని మంత్రి తెలిపారు. రిజిస్ట్రేషన్ అనంతరం పదేళ్ల తర్వాత అవసరాన్ని బట్టి ఇంటిని విక్రయించుకునే సదుపాయం ఉంటుందని చెప్పారు. అంతకుముందే ఏదైనా అత్యవసర అవసరం ఏర్పడితే, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను బ్యాంకులో కుదువ పెట్టుకుని రుణం పొందే అవకాశం కూడా ఉంటుందని వివరించారు.లక్కీడ్రాలో ఇల్లు పొందిన ప్రతి లబ్ధిదారుడికి సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటిని నిర్మించి అందిస్తామని మంత్రి చెప్పారు. ఒక్కో ఇంటికి 17 నుంచి 20 గజాల అన్‌డివైడెడ్ షేర్ భూమి కూడా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం గుర్తించిన స్థలాల్లో అవసరాన్ని బట్టి 10 అంతస్తుల వరకు ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తామని, లిఫ్ట్‌లతో పాటు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. లక్కీడ్రా పూర్తయిన తర్వాత లబ్ధిదారుల తుది ఎంపిక జరుగుతుందని, అధికారుల పరిశీలన అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తారని మంత్రి తెలిపారు. ఆ తర్వాత కేవలం 3–4 రోజుల్లోనే టవర్స్ నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ పనులను స్వయంగా పర్యవేక్షించుకునే అవకాశం కూడా ఉంటుందని మంత్రి తెలిపారు.నాంపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన లక్కీడ్రాలో తొలుత ఎస్సీ విభాగానికి కేటాయించిన 14 శాతం రిజర్వేషన్ ప్రకారం 67 ఫ్లాట్ల కోసం 288 మంది పేర్లతో కూడిన చీటీలను డ్రమ్ములో వేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, హౌసింగ్ ఎండీ వి.పి. గౌతమ్, కలెక్టర్ ప్రియాంక తదితర అధికారుల సమక్షంలో లబ్ధిదారులతోనే డ్రా తీయించారు.ఎస్సీ విభాగంలో తొలి ఫ్లాట్‌కు మరకాల కృష్ణవేణి ఎంపిక కాగా, అనంతరం టి.అనిత, మంగనూరి అనసూయ, ఎం.కుమారి, శైలజాకుమారి వరుసగా ఫ్లాట్లను లక్కీడ్రా ద్వారా పొందారు.ప్రతి నియోజకవర్గంలో సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎస్సీలకు – 14 శాతం, ఎస్టీలకు – 5 శాతం, బీసీలకు – 16 శాతం, దివ్యాంగులకు – 5 శాతం పారిశుధ్య కార్మికులు, నాలుగో తరగతి ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు – 10 శాతం చొప్పున రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లు వివరించారు. ఈ ఫ్లాట్లలో మొత్తం 50 శాతం రిజర్వేషన్లు ఉండగా, మొత్తంగా మహిళలకు 30 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

# సచివాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష

రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ, సహకార శాఖల పరిధిలోని పలు అంశాలపై ఉన్నతాధికారులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, ఎరువుల లభ్యత, యూరియా సరఫరా, వ్యవసాయ యాంత్రీకరణ, రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

### యాంత్రీకరణ పథకంలో పనిముట్లు ఖరారు..

రైతులకు వ్యవసాయ పనులు సులభతరం చేయడంతో పాటు, సాగు ఖర్చులను తగ్గించేందుకు అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకంపై మంత్రి సమీక్షించారు. ఈ పథకం కింద రైతులకు అందించాల్సిన వ్యవసాయ పనిముట్లను ఖరారు చేసినట్లు తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా పనిముట్ల ఎంపిక చేసి, వాటి పంపిణీ ప్రక్రియ ను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈసారి యాంత్రీకరణ పథకం కింద అందించే సబ్సిడీ నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మధ్యవర్తిత్వానికి అవకాశం లేకుండా, పారదర్శకంగా లబ్ధిదారులకు ప్రయోజ నం అందేలా వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. యాంత్రీకరణ పథకంలో పనిముట్లు సరఫరా చేసే సంస్థల ఎంప్యానెల్‌మెంట్ ప్రక్రియను హాకా అధికారులు పరిశీలిస్తున్నారని మంత్రి తెలిపారు. నాణ్యత, ధర, రైతులకు అందుబాటు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎంప్యానెల్ లిస్టును త్వరగా ఖరారు చేయాలని సూచించారు.

### యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు..

రాష్ట్రంలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన ఫెర్టిలైజర్ యాప్ ద్వారా వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ రైతులకు యూరియాను సరఫరా చేస్తున్నామని తెలిపారు. నిన్న కొన్ని జిల్లాల్లో వచ్చిన సమస్యలను కూడా కేంద్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి అప్పటికప్పుడే పరిష్కరించినట్లు చెప్పారు.ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా 2.79, డీఏపీ 0.33, కాంప్లెక్స్ ఎరువులు 2.25, ఎంఓపీ 0.31, ఎస్ఎస్‌పీ 0.20 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఆగస్టు సరఫరా ప్రణాళికలో భాగంగా 1.50 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 1.17 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి తెప్పించగలిగామని తెలిపారు.ఏప్రిల్ 2026 నుంచి ఇప్పటి వరకు యూరియా 6.65, డీఏపీ 2.59, కాంప్లెక్స్ 6.37, ఎంఓపీ 0.27, ఎస్ఎస్‌పీ 0.42 లక్షల మెట్రిక్ టన్నుల అమ్మకాలు జరిగాయని, గత ఏడాది ఇదే సమయానికి వరుసగా 7.32, 2.12, 7.33, 0.23, 0.27 లక్షల మెట్రిక్ టన్నుల అమ్మకాలు జరిగినట్లు వివరించారు.రాష్ట్ర యూరియా యాప్ ద్వారా 33.37 లక్షల మంది రైతులు 1.38 కోట్ల యూరియా సంచులను బుక్ చేసుకోగా, 1.24 కోట్ల సంచులను కొనుగోలు చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా 10.17 లక్షల మంది రైతులు 42.34 లక్షల సంచులను బుక్ చేసుకుని, 28.39 లక్షల సంచులను కొనుగోలు చేసినట్లు చెప్పారు.

### కేంద్ర ప్రభుత్వ ఫెర్టిలైజర్ యాప్‌పై విస్తృత అవగాహన కల్పించాలి..

కేంద్ర ప్రభుత్వ ఫెర్టిలైజర్ యాప్‌లో మ్యాపింగ్ ఆలస్యం తదితర కారణాలతో వచ్చే సమస్యలను జిల్లా కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారుల నుంచి ఎప్పటికప్పుడు తెలుసుకుని, కేంద్ర అధికారులతో మాట్లాడి అదే రోజు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ డైరెక్టర్‌ను మంత్రి ఆదేశించారు.అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ ఫెర్టిలైజర్ యాప్ వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. యాప్‌లో బుకింగ్, ఎరువుల లభ్యత, కొనుగోలు ప్రక్రియ తదితర అంశాలపై రైతులకు స్పష్టమైన సమాచారం అందేలా వ్యవసాయశాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది చర్యలు చేపట్టాలని ఆదేశించారు.యుద్ధ పరిస్థితులు, అంతర్జాతీయ పరిణామాల కారణంగా సరఫరా వ్యవస్థపై ఒత్తిడి ఉన్నప్పటికీ, రాష్ట్రానికి అవసరమైన యూరి యాను అందించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపట్టిందన్నారు. కేంద్ర అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన ఎరువుల కేటాయింపులు, సరఫరా కోసం చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోర్టుల వద్ద ప్రత్యేక అధికారులను నియమించి, అక్కడికి చేరిన యూరియాను ఆలస్యం లేకుండా జిల్లాలకు తరలించేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు.

### కాంప్లెక్స్ ఎరువులకు కూడా సబ్సిడీ ఇవ్వాలి..

కేంద్ర ప్రభుత్వం కేవలం యూరియాకే కాకుండా కాంప్లెక్స్ ఎరువులకు కూడా సబ్సిడీ ఇవ్వాలని మంత్రి తుమ్మల కోరారు. యూరియాకు సబ్సిడీ ఇచ్చి, ఇతర ఎరువులకు తగిన సబ్సిడీ లేకపోవడంతో రైతులు తక్కువ ధరలో లభించే యూరియాను అధికంగా వినియోగించే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. “ఎరువుల ధరల విధానాన్ని సమతుల్యంగా రూపొందించాలి. అన్ని రకాల ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించే విధంగా సబ్సిడీ విధానం ఉండాలి. లేకపోతే సబ్సిడీ అధికంగా ఉన్న యూరియాను ఎక్కువగా వినియోగించే పరిస్థితిని కేంద్ర ప్రభుత్వమే రైతులకు కల్పించినట్లవుతుంది” అని మంత్రి పేర్కొన్నారు.“యూరియా పంటలను రక్షించే ఎరువు కాదు.. భక్షించే ఎరువు” అని వ్యాఖ్యానిస్తూ, నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ పంటలకు అవసరమైన అన్ని పోషకాలను సమతుల్యంగా అందించే విధంగా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

### ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో వేగం పెంచాలి..

రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. రైతుల్లో పెరుగుతున్న ఆసక్తికి అనుగుణంగా మొక్కల లభ్యతను పెంచడంతో పాటు, సకాలంలో మొక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ డిమాండ్ ఎక్కువగా ఉంటే ఆ జిల్లాకు మొక్కల సరఫరాలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకున్న రైతులకు మొక్కలు లేవనే సమాధానం రాకూడదని, రెండు మూడు రోజుల్లోనే మొక్కలు అందేలా సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు.

### లక్ష్యానికి రెండింతల మొక్కలు నర్సరీల్లో సిద్ధం చేయాలి..

నర్సరీల్లో నిర్ణయించిన లక్ష్యానికి కనీసం రెండింతల సంఖ్యలో మొక్కలను సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. అన్ని శాఖల వద్ద ఉన్న భూముల వివరాలను తెప్పించుకొని, నర్సరీలకు భూమి అవసరమైతే ఇతర శాఖల ఖాళీ స్థలాలను లీజు ప్రాతిపదికన వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ సెక్రటరీని ఆదేశించారు.ఆయిల్‌పామ్ సాగులో నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచేందుకు డ్రిప్ ఇరిగేషన్ కీలకమని మంత్రి అన్నారు. డ్రిప్ కంపెనీలతో చర్చించి, ఆయిల్‌పామ్ కంపెనీలు రైతులకు త్వరగా డ్రిప్ వ్యవస్థలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయిల్‌ఫెడ్ ఎండీని ఆదేశించారు. ఆయిల్‌పామ్ మిల్లుల నిర్మాణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి, రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

### 2600 రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలి..

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2600 రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. అన్ని రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేలా, దశలవారీగా అమలు కార్యాచరణను రూపొందించి, వాటిని 2, 3 నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం నోడల్ సంస్థగా ఉన్న హాకా, రెడ్కో కమిషనర్‌తో సమన్వయం చేసుకుని రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ త్వరగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని హాకా ఎండీని ఆదేశించారు.ఈ అంశంపై మంత్రి తుమ్మల రెడ్కో కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి, రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు అవసరమైన కార్యాచరణ, సాంకేతిక అంశాలు, సాధ్యాసాధ్యాలను పరిశీలించి ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, కోఆపరేషన్ స్పెషల్ కమిషనర్ రాహుల్ రాజ్, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ భాషా మరియు హాకా ఎండీ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# రాయదుర్గ్ భూముల వేలంలో రికార్డ్

మొత్తం రూ.1,386 కోట్ల ఆదాయం వచ్చింది. ఇందులో వేలం విలువలో 25 శాతం మొత్తాన్ని తొలి దశ చెల్లింపుగా ఇప్పటికే ప్రభుత్వం అందుకుంది. తాజాగా నిర్వహించిన పీ2 వేలం ఫలితాన్ని, గత వారం పీ1 వేలం ఫలితాన్ని కలిపి చూస్తే.. కేవలం 10.63 ఎకరాల భూమి ద్వారా టీజీఐఐసీకి ఏకంగా రూ.2,833.22 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ రెండు వేలాల్లో ఎకరాకు సగటున రూ.266.53 కోట్ల ధర లభించడం విశేషం.

### పెట్టుబడిదారుల నమ్మకానికి నిదర్శనం

కేవలం వారం రోజుల వ్యవధిలో నిర్వహించిన రెండు వేలాల్లోనూ ఎకరాకు రూ.260 కోట్లకు పైగా ధర పలకడం రాయదుర్గ్ ప్రాంతంపై పెట్టుబడిదారులలో ఉన్న బలమైన ఆసక్తికి అద్దం పడుతోంది. రాయదుర్గ్ కారిడార్‌పై ప్రముఖ డెవలపర్లు, పెట్టుబడిదారుల్లో ఉన్న విశ్వాసాన్ని ఈ ధరల వెల్లడి స్పష్టంగా చాటుతోంది. హైదరాబాద్ భవిష్యత్ వృద్ధి అవకాశాలపై పెట్టుబడిదారుల్లో బలమైన నమ్మకం ఉందని ఈ వేలం ఫలితాలు వెల్లడిస్తున్నాయి. విస్తరిస్తున్న వ్యాపార వ్యవస్థ, మెరుగైన మౌలిక వసతులు, రవాణా అనుసంధానం, దేశంలోని ప్రముఖ వ్యాపార–పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం.. ఇవన్నీ రాయదుర్గ్ భూములకు భారీ డిమాండ్‌కు కారణమయ్యాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ పరిణామం హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత చురుకైన, ఆకర్షణీయమైన రియల్ ఎస్టేట్ మార్కెట్లలో ఒకటిగా మరోసారి నిలబెట్టిందని టీజీఐఐసీ వర్గాలు తెలిపాయి.

### ప్రజా ప్రభుత్వ విధానాలకు ప్రశంసలు

ఈ రికార్డు జరిగిన సందర్భంగా టీజీఐఐసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కే. శశాంక, ఐఏఎస్ మాట్లాడుతూ... హైదరాబాద్, తెలంగాణపై పెట్టుబడిదారుల విశ్వాసానికి తాజా వేలం బలమైన నిదర్శనమని అన్నారు. రాయదుర్గ్ ప్రాంతం అత్యుత్తమ వ్యాపార, పెట్టుబడి గమ్యస్థానంగా కొనసాగుతున్న విషయాన్ని ఈ వేలం మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు. వ్యూహాత్మకంగా కీలక ప్రాంతాల్లో ఉన్న భూములకు ఎంతటి డిమాండ్ ఉందో ఈ ధరలు స్పష్టం చేస్తున్నాయని చెప్పారు. పారదర్శకమైన, పోటీతో కూడిన వేలం ప్రక్రియ ద్వారా ప్రభుత్వ భూములకు ఉన్న విలువను గరిష్ఠ స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని శశాంక తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ప్రభుత్వ విధానాలు, నిరంతర మౌలిక వసతుల అభివృద్ధి ఈ విజయానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు.

### ఎంఎస్‌టీసీ వేదికగా వేలం

ఈ భూముల వేలం ప్రక్రియను ఎంఎస్‌టీసీ ఈ–ఆక్షన్ వేదిక ద్వారా నిర్వహించారు. టీజీఐఐసీకి ప్రత్యేక లావాదేవీ సలహాదారుగా జేఎల్‌ఎల్ వ్యవహరించింది. మార్కెట్‌లో భూములకు సరైన స్థానం కల్పించడం, పెట్టుబడిదారులను ఆకర్షించడం, వారితో అనుసంధానం చేయడం, పోటీ ధరల వెల్లడి జరిగేలా చూడడంలో జేఎల్‌ఎల్ కీలక సహకారం అందించింది.

### ప్రభుత్వ ఆస్తులకు భారీ విలువ

రాయదుర్గ్ లో జరిగిన ఈ రెండు వేలాల సమిష్టి ఫలితం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వ్యూహాత్మక భూముల నగదీకరణ ప్రక్రియలో మరో కీలక మైలురాయిగా నిలిచింది. వ్యూహాత్మకంగా కీలక ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములను పారదర్శకంగా, మార్కెట్ ఆధారిత విధానంలో వేలం వేయడం ద్వారా భారీ విలువను సృష్టించవచ్చని ఈ ఫలితాలు చాటిచెబుతున్నాయి. కేవలం 10.63 ఎకరాల భూమితో రూ.2,833.22 కోట్ల ఆదాయం రావడం రైదుర్గ్ ప్రాంతానికి ఉన్న వ్యూహాత్మక ప్రాధాన్యాన్ని, హైదరాబాద్ పెట్టుబడి గమ్యస్థానంగా సాధిస్తున్న బలాన్ని మరోసారి స్పష్టం చేసింది.

## విదేశాల్లో ఉన్నత విద్యకు బీసీ,
# ఈబీసీ విద్యార్థులకు సువర్ణావకాశం

అర్హతలు:

- కుటుంబ వార్షిక ఆదాయం అన్ని వనరుల నుంచి రూ.5 లక్షల లోపు ఉండాలి.
- దరఖాస్తు చేసే నాటికి వయస్సు 35 సంవత్సరాలకు మించకూడదు.
- గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి.
- GRE-260 లేదా GMAT-500 స్కోర్ కలిగి ఉండాలి.
- TOEFL-60 మార్కులు లేదా IELTS-6.0 లేదా PTE-50 మార్కులు స్కోర్ ఏదైనా కలిగి ఉండాలి.
- అర్హత కలిగిన విద్యార్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం కోరింది.
- మరిన్ని వివరాలు, దరఖాస్తు ప్రక్రియ కోసం తెలంగాణ ఈ-పాస్ వెబ్‌సైట్ ను సందర్శించాలని సూచించింది.

వెబ్‌సైట్:
http://www.telanganaepass.cgg.gov.in

- బాలమయాదేవి కమిషనర్ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ

## రాఖీ పండుగ సందర్భంగా
# మంత్రి సీతక్క ఘనంగా రాఖీ వేడుకలు



- వ్యక్తిగత, భద్రతా సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి
- తనకు రాఖీలు కట్టిన మహిళా సిబ్బందికి నూతన వస్త్రాల బహూకరణ

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

సోదర, సోదరీమణుల మధ్య ఆత్మీయత, అనురాగం, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని తన అధికారిక నివాసం ప్రజా భవన్‌లో శుక్రవారం రాఖీ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క తన వ్యక్తిగత, భద్రతా సిబ్బందికి స్వయంగా రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యుల మాదిరిగా తనతో కలిసి పనిచేస్తున్న సిబ్బందితో ఆత్మీయంగా పలకరించిన మంత్రి సీతక్క.. వారి సేవలను అభినందించారు.ప్రజా జీవితంలో తనతో నిరంతరం కలిసి పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రముఖులకు కూడా మంత్రి సీతక్క రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ బంధం కేవలం అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉండే అనుబంధానికే పరిమితం కాదని, పరస్పర గౌరవం, ఆప్యాయత, నమ్మకం, రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు.రాఖీ పండుగ సందర్భంగా తనకు రాఖీలు కట్టిన మహిళా సిబ్బందికి మంత్రి సీతక్క నూతన వస్త్రాలను బహుమతిగా అందజేశారు. మహిళా సిబ్బందితో ఆప్యాయంగా మాట్లాడిన మంత్రి.. పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మహిళల పట్ల గౌరవం, వారి శ్రమకు గుర్తింపు, ఆత్మీయతతో కూడిన వాతావరణం ప్రతి చోటా ఉండాలని ఆమె అన్నారు.ఈ సందర్భంగా



మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రాఖీ పండుగ మన కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే పండుగ అని అన్నారు. సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు రాఖీ ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. ఒకరికి ఒకరు అండగా నిలవడం, కష్టసుఖాల్లో తోడుగా ఉండటం, పరస్పరం గౌరవించుకోవడం రాఖీ పండుగ ఇచ్చే సందేశమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి సీతక్క రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం వెల్లివిరియాలని, సోదర, సోదరీమణుల బంధం మరింత బలపడాలని ఆమె ఆకాంక్షించారు. మహిళలకు భద్రత, గౌరవం, సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు





- వాట్సాప్, మెయిల్‌లో వచ్చిన ఫిర్యాదులపైనా స్పందించాలి: మంత్రి జూపల్లి
- కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దు
- వినతులు వచ్చిన వారం రోజుల్లో ప్రజల సమస్యలను పరిష్కరించాలి
- అధికారులకు మంత్రి జూపల్లి దిశా నిర్దేశం

**పానగల్, వెలుతురు ఆగస్టు 28:**

ప్రజలు తమ సమస్యలను రాతపూర్వకంగా తెలియజేసి వాట్సాప్, ఈ–మెయిల్ ద్వారా పంపినా అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. పానగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రోడ్లు–భవనాలు, పంచాయతీరాజ్, నీటిపారుదల, రెవెన్యూ, వ్యవసాయం, విద్యుత్ పోలీస్, దేవాదాయ, అటవీ, పౌరసరఫరాలు తదితర శాఖలకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై అధికారులు తీసుకున్న చర్యలు, ఇంకా పరిష్కరించాల్సిన సమస్యలపై మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహిస్తున్నారు. గత రెండున్నరేళ్లలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు సమర్పించిన ఫిర్యాదులు, వాటిలో పరిష్కరించినవి, పెండింగ్‌లో ఉన్న వాటిపై ఆరా తీశారు. మండలానికి సంబంధించి మొత్తం 489 వినతులు అందగా, 373 వినతులపై అధికారులు చర్యలు తీసుకున్నారు. మరో 50 వినతులను పరిష్కరించాల్సి ఉందని, ముఖ్యంగా నీటిపారుదల శాఖకు సంబంధించి వినతులు రాగా, 60 అర్జీలను పరిష్కరించగా, 19 ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. అలాగే తహసీల్దార్, పాన్ గల్ పరిధిలో 99 వినతులు రాగా, 68 అర్జీలను పరిష్కరించగా, మరో 31 పరిష్కరించాల్సి ఉంది.సాంకేతికత అందుబాటులోకి వచ్చిన ప్రస్తుత తరుణంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. నిర్ణీత గడువులోగా దరఖాస్తులను పరిష్కరించేలా అధికారుల పనితీరులో మార్పు రావాలని మంత్రి జూపల్లి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు తమ రోజువారీ పనుల్లో నిమగ్నమై ఉంటారని, ఒక సమస్య కోసం నెలల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను గరిష్ఠంగా వారం రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను రెండు, మూడు రోజుల్లోనే జారీ చేయాలని సూచించారు.ప్రజలు తమ సమస్యలను రాతపూర్వకంగా పేర్కొని, చిరునామా, ఫోన్ నంబరు వివరాలతో సంబంధిత శాఖాధికారులకు వాట్సాప్ లేదా ఈ–మెయిల్ ద్వారా పంపుకోవచ్చన్నారు. వాట్సాప్, ఈ–మెయిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను కూడా అధికారులు ప్రింట్ తీసుకుని సంబంధిత రికార్డుల్లో నమోదు చేసి, వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందన్నారు.

### పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

అనంతరం ఇప్పటివరకు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారుల సమక్షంలో మంత్రి సమీక్షించారు. పలు సమస్యలను అధికారులతో అక్కడికక్కడే పరిష్కరించారు.రెవెన్యూ సమస్యలపై ముందుగా సమీక్ష నిర్వహించారు. ఫిర్యాదుదారులు తమ భూ సమస్యలపై సమర్పించిన దరఖాస్తులను ఒక్కొక్కటిగా పరిశీలించి, పెండింగ్‌కు కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలను సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై కూడా మంత్రి సమీక్షించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని మూడు మండలాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనప్పటికీ ఆర్థిక స్థోమత లేక నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. తదుపరి సమీక్ష సమావేశంలో ఆయా లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు నాలుగో విడత నిధులు మంజూరు చేయాలని ఆదేశించారు.విద్యుత్ శాఖతో పాటు ఇతర శాఖలకు సంబంధించిన ప్రజా సమస్యలను కూడా మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమ సమస్యలను రాతపూర్వకంగా మంత్రికి అందజేశారు.

### మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కరించాలి: కలెక్టర్

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు మండల స్థాయిలోనే పరిష్కరించాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. ప్రజలు జిల్లా స్థాయి కార్యాలయాల వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. ఈ సమీక్షలో అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతి, ఏడీ శ్రీనివాసులు, ఆర్డీఓ సుబ్రమణ్యం, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కోనసీమ జిల్లా కలెక్టర్‌తో నేషనల్ బీసీ దళ్ అధ్యక్షుడి భేటీ







**అమలాపురం వెలుతురు ఆగస్టు 28:**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ డాక్టర్ రావిరాల మహేష్ కుమార్‌ను నేషనల్ బీసీ దళ్ తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు డి.వి.వి. సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు.కోనసీమ జిల్లా పర్యటనకు వచ్చిన సత్యనారాయణ శుక్రవారం ఉదయం అమలాపురంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహేష్ కుమార్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో బీసీ వర్గాలకు సంబంధించిన పలు అంశాలు, వారి సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన విషయాలపై చర్చించినట్లు తెలిపారు.బీసీల హక్కులు, సంక్షేమం కోసం నేషనల్ బీసీ దళ్ చేస్తున్న కార్యక్రమాలను కలెక్టర్‌కు వివరించినట్లు సత్యనారాయణ తెలిపారు. జిల్లాలో బీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగం ద్వారా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరికి రాఖీ కట్టిన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ VC&MD సోనిబాలదేవి



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ VC&MD సోనిబాలదేవి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరికి రాఖీ కట్టారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి ఆమెకు ఆశీస్సులు అందజేసి, రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సోదర–సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం, అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని మంత్రి శ్రీహరి ఆకాంక్షించారు. కుటుంబ విలువలను, మానవీయ బంధాలను మరింత బలోపేతం పండుగగా రక్షా బంధన్ నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# రక్షా బంధన్ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరికి రాఖీ కట్టిన సరిత తిరుపతియాదవ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ సరిత తిరుపతియాదవ్ మంత్రి వాకిటి శ్రీహరికి రాఖీ కట్టారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి ఆమెకు ఆశీస్సులు అందజేసి, రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.సోదర–సోదరీమణుల అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే ఆత్మీయంగా కొనసాగాలని మంత్రి శ్రీహరి ఆకాంక్షించారు.

## ఓటర్ల జాబితా సవరణలో భాగంగా
# మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎస్ఐఆర్ నోటీసు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో భాగంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బీఎల్ఓ అధికారులు నోటీసు జారీ చేశారు. ఓటర్ల జాబితాలో తన తండ్రి పేరు తప్పుగా నమోదైన నేపథ్యంలో ఈ నోటీసు జారీ అయింది. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి, తండ్రి పేరును సక్రమంగా సవరించాలని కోరుతూ అవసరమైన ధ్రువీకరణ పత్రాలను స్థానిక బీఎల్ఓ అధికారులకు అందజేశారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా అధికారులు ప్రతి ఓటరు వివరాలను పరిశీలిస్తూ, తప్పులు ఉన్నచోట సవరణలు చేపడుతున్నారని మంత్రి తెలిపారు.ఓటర్ల జాబితాలో ప్రతి అర్హుడి పేరు సక్రమంగా ఉండటం ప్రజాస్వామ్యానికి ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను పరిశీలించుకొని, ఏమైనా తప్పులు ఉంటే సంబంధిత అధికారులకు ఆధారాలతో తెలియజేసి సరిచేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. తన విషయంలోనూ నిబంధనల ప్రకారమే నోటీసు అందుకుని, అవసరమైన పత్రాలను



సమర్పించినట్లు మంత్రి తెలిపారు. అధికారులు వాటిని పరిశీలించి తండ్రి పేరులో ఉన్న తప్పును సరిచేయనున్నారు.

# జహీరాబాద్ ఏరియా ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్ల గైర్హాజరుపై మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులపై ఆగ్రహం

- విచారణ కు ఆదేశం.
- బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలకు ఆదేశం.
- హెల్త్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్‌లతో మాట్లాడిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.




**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు జహీరాబాద్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత, డ్యూటీ డాక్టర్ గైర్హాజరు, ప్రైవేట్ డాక్టర్ తో చికిత్స పై వివిధ పత్రికలలో వచ్చిన వార్త కథనాలపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా క్రిస్టినా జెడ్ చొంగ్తు గారితో మాట్లాడారు. జహీరాబాద్ ఏరియా ఆస్పత్రి లో జరిగిన ఘటన పై విచారణ కు ఆదేశించారు. ఈ లాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జహీరాబాద్ ఏరియా ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్ స్థానంలో విధుల్లో ప్రైవేట్ డాక్టర్ ఉండటం, డాక్టర్ల గైర్హాజరు పై మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఖమ్మం బాలికను పరామర్శించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

ఖమ్మం జిల్లాలో దారుణ ఘటనకు గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న మంత్రి, అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. బాలికకు మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరారు. బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి వారికి ధైర్యం చెప్పారు. బాలికకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, నిందితులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. సంఘటన జరిగిన అనంతరం ఆ బాలిక



ఆసుపత్రిలో అడ్మిట్ అయినప్పటి నుంచి ఎప్పటికప్పుడు ఆ బాలిక ఆరోగ్యపరిస్థితిని పర్యవేక్షించడం తోపాటు కుటుంబ సభ్యుల బాగోగులను కూడా తెలుసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# మహిళా సాధికారతకు ఆధునిక భవనాలు

- ముగింపు దశలో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులు
- త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- మహిళా సంఘాలకు శాశ్వత మౌలిక వసతులు.. జిల్లా స్థాయిలో సాధికారత కేంద్రాలు
- మహిళల ఆర్థిక స్వావలంబనకు బలమైన వేదికలుగా ఐఎంఎస్ భవనాలు: మంత్రి సీతక్క
- ఆకట్టుకుంటున్న డ్రోన్ విజువల్స్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి, గ్రామీణ మహిళలకు ఉపాధి, స్వయం ఉపాధి, శిక్షణ, వ్యాపారాభివృద్ధి, మార్కెటింగ్ అవకాశాలను విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవనాల నిర్మాణ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ భవనాలను ప్రారంభించేందుకు మంత్రి సీతక్క ఆదేశాలతో తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ సన్నాహాలు చేస్తోంది.మహిళా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలకు జిల్లా స్థాయిలో శాశ్వత మౌలిక వసతులు కల్పించడంతో పాటు, మహిళలకు అవసరమైన శిక్షణ, సమావేశాలు, వ్యాపారాభివృద్ధి, ఉత్పత్తుల ప్రదర్శన, మార్కెటింగ్ వంటి కార్యక్రమాలను ఒకే వేదికపై నిర్వహించేలా ఈ భవనాలను రూపొందిస్తున్నారు. సెర్ప్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ భవనాలు భవిష్యత్‌లో మహిళా సంఘాల ఆర్థిక కార్యకలాపాలకు కీలక కేంద్రాలుగా మారనున్నాయి.

## 22 జిల్లాల్లో రూ.110 కోట్లతో నిర్మాణం

రాష్ట్రంలో 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఒక్కో భవనం సుమారు 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మిస్తున్నారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం సుమారు రూ.110 కోట్లు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిర్మాణ పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి.ఈ భవనాలను కేవలం కార్యాలయాలుగా కాకుండా మహిళా సంఘాలకు చెందిన ఆస్తులుగా తీర్చిదిద్దుతున్నారు. ఆయా జిల్లాల జల్లా సమాఖ్యలు వీటిని సొంతంగా నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు అనుగుణంగా భవనాల వినియోగం, నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నారు.

### అన్ని అవసరాలకు అనుగుణంగా ఆధునిక సదుపాయాలు

ప్రతి ఇందిరా మహిళా శక్తి భవనంలో మహిళా సంఘాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని విస్తృతమైన సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. 100 మంది సామర్థ్యంతో జనరల్ బాడీ సమావేశ మందిరం, 50 మంది సామర్థ్యంతో శిక్షణా మందిరం, రిసెప్షన్, వెయిటింగ్ ఏరియా, కార్యాలయాలు, సిబ్బంది గదులు, ఉత్పత్తుల ప్రదర్శన ప్రాంతం, స్టోర్, కిచెన్, ఇండోర్, అవుట్‌డోర్ డైనింగ్ సదుపాయాలు అందుబాటులో ఉంటాయి.అదే విధంగా మహిళలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు వసతి గదులు, డార్మిటరీలను ఏర్పాటు చేస్తున్నారు. సమావేశాలు, సాంస్కృతిక, అవగాహన కార్యక్రమాల కోసం 200 మంది వరకు సామర్థ్యంతో ఓపెన్ ఎయిర్ యాంఫీథియేటర్‌ను కూడా నిర్మిస్తున్నారు. దివ్యాంగులకు అనుకూలంగా ర్యాంపులు, ప్రత్యేక టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నారు.

## శిక్షణ.. వ్యాపారాభివృద్ధి.. మార్కెటింగ్‌కు కేంద్రాలు

ఇందిరా మహిళా శక్తి భవనాలు ఏడాది పొడవునా మహిళా సంఘాల శిక్షణ, సామర్థ్య పెంపు కార్యక్రమాలకు వేదికలుగా పనిచేయనున్నాయి. నాయకత్వ నైపుణ్యాలు, జీవనోపాధులు, వ్యాపార నిర్వహణ, డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక నిర్వహణ, మార్కెటింగ్ తదితర అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.జిల్లా సమాఖ్యలు, మండల సమాఖ్యలు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు, ప్రభుత్వ విభాగాల సమావేశాలతో పాటు మహిళా పారిశ్రామికవేత్తల కోసం ఎగ్జిబిషన్లు, మేళాలు, అమ్మకం కొనుగోలు దారుల సమావేశాలు, అనుభవాలు పరస్పర పంచుకునే కార్యక్రమాలు కూడా ఈ భవనాల్లో నిర్వహించనున్నారు.

## ప్రతి భవనంలో 'వన్ స్టాప్ ఫెసిలిటీ సెంటర్'

ప్రతి ఇందిరా మహిళా శక్తి భవనంలో 'వన్ స్టాప్ ఫెసిలిటీ సెంటర్' ఏర్పాటు చేయనున్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు వ్యాపార సలహాలు, ప్రాజెక్టు నివేదికల తయారీ, రిజిస్ట్రేషన్, లైసెన్సులు, నైపుణ్యాభివృద్ధి, బ్యాంకు రుణ అనుసంధానం, మార్కెట్ లింకేజీ, బ్రాండింగ్, ప్యాకేజింగ్, ఈ–కామర్స్, ప్రభుత్వ పథకాలతో అనుసంధానం వంటి సేవలు ఒకే వేదికపై అందుబాటులోకి రానున్నాయి.వ్యాపారం ప్రారంభించాలనుకునే మహిళలకు ఆలోచన నుంచి కార్యరూపం దాల్చే వరకు అవసరమైన మార్గదర్శకత్వం, చేయూత అందించేలా ఈ కేంద్రాలు పనిచేయనున్నాయి. దీంతో మహిళా సంఘాల సభ్యులకు వివిధ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం తగ్గడంతో పాటు, తమ ఉత్పత్తులను వ్యాపార అవకాశాలుగా మార్చుకునేందుకు అవసరమైన సహకారం ఒకే చోట లభించనుంది.

## పొదుపు సంఘాల నుంచి ఉత్పత్తిదారులు, వ్యాపారవేత్తలుగా

మహిళలను కేవలం పొదుపు సంఘాల సభ్యులుగా పరిమితం చేయకుండా, ఉత్పత్తిదారులు, వ్యాపారవేత్తలు, యజమానులు, ఆస్తుల సృష్టికర్తలుగా ఎదిగేలా చేయాలన్న ఇందిరా మహిళా శక్తి లక్ష్యానికి ఈ భవనాలు కీలక మౌలిక వసతులుగా మారనున్నాయి. మహిళా సంఘాలు, ఎఫ్‌పీవోలు, ఉత్పత్తిదారుల గ్రూపులు, మహిళా పారిశ్రామికవేత్తలు తయారు చేసే ఉత్పత్తులకు శాశ్వత ప్రదర్శన, మార్కెటింగ్ వేదికను కల్పించనున్నారు. ఉత్పత్తులకు మెరుగైన గుర్తింపు, మార్కెట్ లభించేలా బ్రాండింగ్,



ప్యాకేజింగ్, మార్కెటింగ్‌పై డా సహకారం అందుతుంది.

### గ్రామ స్థాయిలోనూ మహిళలకు సొంత వేదికలు

జిల్లా స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలతో పాటు గ్రామ స్థాయిలోనూ మహిళా సంఘాలకు సొంత వేదికలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. మహిళా సంఘాల కార్యకలాపాలకు అవసరమైన మౌలిక వసతులను బలోపేతం చేస్తూ, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు మహిళా సమాఖ్య వ్యవస్థకు శాశ్వత వేదికలు కల్పిస్తోంది. ఇప్పటికే 8 వేల గ్రామాల్లో వీవో భవనాల నిర్మాణం ఊపందుకుంది. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు, జీవనోపాధి కార్యకలాపాలకు స్థానికంగా అవసరమైన వసతులు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా మహిళల భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు బలమైన వేదికలు- మంత్రి సీతక్క

మహిళా సంఘాలను కేవలం పొదుపు సంఘాలుగా కాకుండా ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు.ఇందిరా మహిళా శక్తి భవనాలు మహిళల కలలను సాకారం చేసే కేంద్రాలుగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. మహిళలకు శిక్షణ, వ్యాపార సలహాలు, బ్యాంకు రుణాలు, మార్కెట్ అవకాశాలు ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వారు మరింత స్వయం సమృద్ధి సాధించేలా ఈ కేంద్రాలు ఉపయోగపడతాయని తెలిపారు."మహిళల చేతుల్లో ఆర్థిక బలం ఉంటే కుటుంబం బలపడుతుంది. కుటుంబాలు బలపడితే గ్రామాలు బలపడతాయి. గ్రామాలు బలపడితే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. ఇందిరా మహిళా శక్తి భవనాలు ఆ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లే బలమైన వేదికలుగా నిలుస్తాయి" అని మంత్రి సీతక్క




పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని మంత్రి తెలిపారు. మహిళల ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడం, ఆదాయ అవకాశాలను పెంచడం, కొత్త వ్యాపారాలను ప్రోత్సహించడం, మహిళలను ఆర్థికంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందన్నారు.జిల్లా స్థాయిలో నిర్మిస్తున్న ఐఎంఎస్ భవనాలు మహిళా సంఘాల కార్యకలాపాలకు శాశ్వత చిరునామాగా మారడంతో పాటు, మహిళా సాధికారతకు కొత్త అధ్యాయానికి నాంది పలుకుతాయని మంత్రి సీతక్క అన్నారు. నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా వీటిని ప్రారంభించి మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

### ఆకట్టుకుంటున్న డ్రోన్ విజువల్స్

జిల్లా కేంద్రాల్లో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటున్న ఇందిరా మహిళా శక్తి భవనాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. నిర్మాణ పనులు తుది దశకు చేరుకోవడంతో భవనాల పూర్తి రూపం డ్రోన్ విజువల్స్‌లో మరింత ఆకర్షణీయంగా కనిపిస్తోంది.విశాలమైన భవన సముదాయాలు, సమావేశ మందిరాలు, శిక్షణా కేంద్రాలు, ఉత్పత్తుల ప్రదర్శన–మార్కెటింగ్ ప్రాంతాలు, భోజన శాలలు, వసతి సదుపాయాలు, ఓపెన్ ఎయిర్ యాంఫీథియేటర్ వంటి ఆధునిక వసతులతో ఐఎంఎస్ భవనాలు ప్రత్యేకంగా కనిపిస్తున్నాయి. మహిళా సంఘాల కార్యకలాపాలకు శాశ్వత చిరునామాగా, శిక్షణ నుంచి వ్యాపారాభివృద్ధి వరకు, ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు అవసరమైన సేవలకు కేంద్రాలుగా నిలిచేలా రూపుదిద్దుకుంటున్న ఈ భవనాల దృశ్యాలు ప్రస్తుతం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభానికి సిద్ధమవుతున్న ఈ భవనాలు మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యానికి ప్రతీకగా నిలవనున్నాయి.

# బంగారం మైనింగ్ లో హట్టి- సింగరేణి జతకట్టాలి

- భవిష్యత్తు ప్రాజేక్టుల్లో జాయింట్ వెంచర్‌గా కలిసి పని చేయడానికి పరిశీలన చేయాలి
- సింగరేణి అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిశ నిర్దేశం
- బంగారం శుద్ధి కేంద్రం పరిశీలన, హట్టి, యుటీ బంగారు గనులలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విస్తృత పర్యటన.

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

బంగారం మైనింగ్‌లో విశేష అనుభవమున్న కర్ణాటక ప్రభుత్వ సంస్థ హట్టి గోల్డ్ మైన్స్‌తో సింగరేణి కలిసి పనిచేసేలా జాయింట్ వెంచర్ అవకాశాలను పరిశీలించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. రెండు ప్రభుత్వ రంగ సంస్థల సాంకేతిక సామర్థ్యం, అనుభవాన్ని సమన్వయం చేస్తే దేశీయ బంగారం ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. కర్ణాటక గోల్డ్ మైన్స్ ప్రాంతంలో రెండో రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం రాయచూర్ జిల్లాలోని హట్టి, యూటి బంగారు గనులను ఉప ముఖ్యమంత్రి సందర్శించారు. బంగారు ఖనిజం తవ్వకం



నుంచి శుద్ధ బంగారం తయారీ వరకు చేపడుతున్న ప్రక్రియలను క్షుణ్ణంగా పరిశీలించారు. హట్టి గోల్డ్ మైన్స్‌కు బంగారం అన్వేషణ, తవ్వకం, ప్రాసెసింగ్, శుద్ధిలో అపార అనుభవం ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. బొగ్గు, ఇతర ఖనిజాల అన్వేషణ, తవ్వకాల్లో సింగరేణికి ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని హట్టి అనుభవంతో జోడించాలని సూచించారు. బంగారం అన్వే షణ, తవ్వ కం, వెలికితీత, శుద్ధి, ఆధునిక సాంకేతికత వినియోగం, నిపుణుల సేవలు, మానవ వనరుల శిక్షణ తదితర అంశాల్లో రెండు సంస్థలు సంయుక్తంగా పనిచేసేందుకు కార్యాచరణ రూపొందించాలని సింగరేణి అధికారులను ఆదేశించారు.

### ఆర్థిక భద్రతలో బంగారం కీలకం

దేశ ఆర్థిక భద్రతలో బంగారం కీలక పాత్ర పోషిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. దేశంలో అందుబాటులో ఉన్న బంగారు ఖనిజ వనరులను శాస్త్రీయంగా అన్వేషించి వెలికితీయడంలో సింగరేణి వంటి ప్రభుత్వ




రంగ సంస్థలు ముందుండాలన్నారు. బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశీయ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. హట్టి–సింగరేణి భాగస్వామ్యంతో బంగారం ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, స్థానిక ఉపాధి కల్పనతోపాటు దేశ ఆర్థికాభివృద్ధికి మేలు జరుగుతుందని తెలిపారు.

### ఉత్పత్తి నుంచి శుద్ధి వరకు పరిశీలన

హట్టి గోల్డ్ మైన్స్‌లోని ప్రొడక్షన్ యూనిట్, ఖనిజ శుద్ధి కేంద్రం, ఎలక్ట్రో విన్నింగ్ కేంద్రాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. గని నుంచి వెలికితీసిన ఖనిజాన్ని వివిధ దశల్లో ప్రాసెస్ చేసి శుద్ధ బంగారంగా మార్చే విధానాన్ని అధికారులు వివరించారు. హట్టి ప్రాజెక్టు ద్వారా రోజుకు సగటున రెండు నుంచి నాలుగు కిలోల బంగారం ఉత్పత్తి అవుతోందని అధికారులు తెలిపారు. 'యూటి ఓపెన్ కాస్ట్ గోల్డ్ మైన్' వ్యూ పాయింట్ వద్ద నిలబడి బంగారం ముడి మట్టిని వెలికి తీసిన ప్రక్రియను, సేకరించిన ప్రదేశాలను



ఆయన ప్రత్యక్షంగా తిలకించారు. ఈ సందర్భంగా ఓపెన్ కాస్ట్ గనిలో ఎంత లోతు నుంచి బంగారం తయారీకి కావలసిన ముడి సరుకును తీశారనే వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బంగారం ఖనిజ గనికి సంబంధించిన సమగ్ర మ్యాప్‌లను లోతుగా పరిశీలించారు. బంగారు ఖనిజ అన్వేషణకు ఏ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తారని అధికారులను అడిగారు. అక్కడి అధికారులు డిప్యూటీ సీఎంతో మొక్కను



నాటించారు.అనంతరం యుటీ భూ గర్భ గనిలో జరుగుతున్న బంగారు ఖనిజ తవ్వకాలను పరిశీలించారు. భూగర్భ గనిలో ఖనిజం తవ్వకం, రవాణా, యంత్రాల వినియోగం, కార్మికుల భద్రత తదితర అంశాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ పంకజ్ కులశ్రేష్ఠ, రాయచూరు జిల్లా పరిషత్ సభ్యులు అమ్జద్, హట్టి గోల్డ్ మైన్స్ ఉన్నతాధికారులు అరుణవ ఘోష్, సఫీయుల్లా ఖాన్, విధాత్రి ఉపుండ, యెమ్మూరప్ప గౌడ రిటైర్డ్ కల్నల్ దస్తగిరిసాహెబ్ దఫేదార్ పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

మంత్రి పొన్నం ప్రభాకర్ గారి అధికారిక నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి, వారి కుటుంబ సభ్యులకు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి సీతక్క రాఖీ కట్టి మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మహిళా కమిషన్ చైర్మన్, మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, మేకలు, గొర్రెల అభివృద్ధి సహకార చైర్మన్ సరిత తిరుపతయ్య యాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి



రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గారు రాఖీలు కట్టిన సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాఖీ పౌర్ణమి పండుగ కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.



# తెలంగాణలో పెరిగిన క్రైమ్.. హైదరాబాద్‌లో తగ్గిన తీవ్రమైన నేరాలు..

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

హైదరాబాద్‌లో తీవ్రమైన నేరాలు తగ్గినట్లు డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. తెలంగాణలో నేరాలపై పోలీసు అధికారులతో డీజీపీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వివరాలు వెల్లడించారు. తెలంగాణలో మూడేళ్లలో నేరాలు 7.15 శాతం పెరిగాయి. 2023–24లో 2,65,377 కేసులు నమోదు కాగా, 2025–26లో వీటి సంఖ్య 2,84,363కు పెరిగింది. డ్రగ్స్ కేసుల్లో 46.10% పెరుగుదల నమోదై 2,026 నుంచి 2,960 కేసులు పెరిగాయి. ఆర్గనైజ్డ్ క్రైమ్ కేసులు 25 నుంచి 451కి పెరిగాయి. ట్రాఫిక్ నేరాల్లో 9.48% పెరుగుదల నమోదైంది. మరోవైపు సైబర్ క్రైమ్ రేటు 13.29 శాతానికి తగ్గింది. ఆర్థిక నేరాలు 13.28%, తీవ్ర నేరాలు 10.33 శాతానికి తగ్గాయి. హైదరాబాద్ నగరంలో తీవ్రమైన నేరాలు 26.23% తగ్గగా, సైబరాబాద్‌లో డ్రగ్స్ కేసులు 90.98% పెరిగాయి. ఆదిలాబాద్‌లో డ్రగ్స్ కేసులు 57 నుంచి 219కి చేరాయి. సమీక్ష సందర్భంగా అధికారులకు డీజీపీ పలు సూచనలు ఇచ్చారు. నెలవారీ క్రైమ్ రివ్యూలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రైమ్ రివ్యూలు కేవలం గణాంకాలకే పరిమితం కాకూడదన్నారు. నేరాల కారణాలు, పని విధానం, దర్యాప్తు నాణ్యత, కేసుల పరిష్కారంపై విశ్లేషణ చేయాలన్నారు. ఫీల్డ్ లెవల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని ఆదేశించారు. తనిఖీల్లో గుర్తించిన సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. నేర ధోరణులను ముందుగానే గుర్తించి యాక్షన్ ప్లాన్‌లు రూపొందించాలని పేర్కొన్నారు. క్రైమ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్



(సీసీటీఎన్ఎస్) డేటా అప్‌డేట్ 96%కి చేరిందన్నారు. గతంలో ఈ ఇది 70–80 శాతం ఉన్నట్లు పేర్కొన్నారు. ఏఐ, సీసీటీఎన్ఎస్, టీజీ కాప్, హాక్ఐ టెక్నాలజీ, ఈగల్, ఐసీజేఎస్, కొత్త క్రిమినల్ చట్టాల అమలుపైనా డీజీపీ సమీక్ష నిర్వహించారు. యూనిట్ స్థాయి జవాబుదారీతనం, సత్వర నిర్ణయాలు, ఫోకస్డ్ ఫీల్డ్ యాక్షన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. డ్రగ్స్‌పై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.

# ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాఖీపౌర్ణమి వేడుకలు

- కాంగ్రెస్ పార్టీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డికి నాయకులకు రాఖీకట్టిన మహిళలు
- అనుబంధాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి మహిళా సాధికారతకు కాంగ్రెస్ పెద్దపీట కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



**మంచాల వెలుతురు ఆగస్టు 28:**

మంచాల మండలం ఆరుట్లగ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బా లరాజ్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాఖీపౌర్ణమి రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పా ల్గొన్నకాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకుడు కొంగరి విష్ణువర్ధన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్య కర్తలకు మహిళలు రాఖీకట్టి రాఖీపౌర్ణమి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు ఈసందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ళ అక్కాతమ్ముళ్ల అనుబంధాలకు ఔన్నత్యానికి ప్రతీక రాఖీపౌర్ణమి తమసోదరుల శ్రేయస్సు కోరుతూ ఆడబిడ్డలు కట్టే ఈరాఖీలవలన అనుబంధాలు పెరగడమే కాకుండా సమాజంలో ఐక్యతాభావాన్ని అందరిని కలుపు కొని పోయేతాత్వాన్ని పెం పోందిస్తాయని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమనికి ప్రా ధాన్యత ఇస్తూ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందని అన్నారు ఈకార్యక్రమంలో ఇందిర మ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహగౌడ్ బుట్టి కృష్ణ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడి మల్ల చంద్రయ్య ముదిరాజ్ మార సురేష్ చిందం ఐలయ్య మంద యాదగిరి రెడ్డి ఆర్లశ్రీకాంత్ దండ వెంకన్న యూత్ కాంగ్రెస్ నాయకులు పంబాల కిషోర్ మహమ్మద్ అశ్రఫ్ గొరిగే కృష్ణ దూస రి రాజు గౌడ్ మహిళలు పాల్గొన్నారు.

# ఇందిరాపార్కు దగ్గర జరిగిన ఉపాధ్యాయుల మహాధర్నాను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ టీఎస్ యుటిఎఫ్ మంచాల మండల కమిటీ తరుపున కృతజ్ఞతలు

- మంచాల టీఎస్ యుటిఎఫ్ మండలం అధ్యక్షుడు డాక్టర్ అజ్మత్ ఖాన్

**మంచాల వెలుతురు ఆగస్టు 28:**

మంచాల మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ మంచాల మండల అధ్యక్షుడు డాక్టర్ అజ్మత్ ఖాన్ విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం విద్యారంగ పరిరక్షణ ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధనకోసం ఆగస్టు 27 న నిర్వహించిన మహాధ ర్నాను.విజయవంతం చేసిన ఉపాధ్యాయులు ఉద్యోగులు సంఘనాయకులు కార్యకర్తలు మరి యు ప్రజలకు తెలంగాణరాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య టీఎస్ యుటిఎఫ్ మంచాల మం డల కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తుందని అన్నారు ఉపాధ్యాయులసమస్య లపై ప్రభుత్వదృష్టిని ఆకర్షించేందుకు నిర్వహించిన ఈమహాధర్నాకు పెద్దసంఖ్యలో తరలివచ్చి తమ సంఘీభావాన్ని ప్రకటించిన ప్రతిఒక్కరి సహకారం అభినందనీయమని టీఎస్ యుటిఎఫ్ కమిటీ పేర్కొంది ఉపాధ్యాయుల హక్కుల కోసం ఐక్యంగా నిలబడి మండల స్థాయినుంచిమహా ధర్నావరకు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషిచేసిన టీఎస్ యుటిఎఫ్ నాయకు లు మండల కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు మరియు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం టీఎ స్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మరింత ఐక్యంగా ఉద్యమాలను కొనసాగిస్తామని మంచాల మండల కమిటీ స్పష్టం చేసింది ఈసమావేశంలో మంచాల మండల ప్రధానకార్యదర్శి.



తుల్జారాంమరియు ఉపాధ్యక్షులు శ్యామల, మండల యాదయ్య కోశాధికారి ప్రభు మజరుల్లాఖాన్ జిల్లా కౌన్సిలర్లు మోతిలాల్ వెంకటనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మతండాలో శ్రీ వీరాంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు

- పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి)



**మంచాల వెలుతురు ఆగస్టు 28:**

మంచాల మండలం ఎల్లమ్మతాండ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మాందాపురం వీ రాంజనేయస్వామి గణపతి మరియు నాగదేవత విగ్రహప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి ఎ ల్లమ్మతండా గ్రామానికి విచ్చేసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమా ర్ రెడ్డికి(బంటి) ఘనస్వాగతం పలికి శాలువతో ఘనంగా సన్మానించిన గ్రామసర్పంచ్ జవహర్ లాల్ మరియు మాజీ డైరెక్టర్ అనసూయ గ్రామశాఖ అధ్యక్షులు సపవట్ రవి సాపావట్ చిన్న వాంజ అనంతరం వీరాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు రాఖీపౌర్ణమి సందర్భంగా బి అర్ ఎస్ పార్టీ రాష్ట్రనాయకుడు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డికి మహిళలు రాఖీలు కట్టి రా ఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో బిఅర్ ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షు లు చీరాల రమేష్ ప్రధాన కార్యదర్శి కట్రోత్ బహదూర్ నాయక్ మాజీ ఎంపీపీ నర్మదా లచ్చిరాం నాయక్ మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్ నారి యాదయ్య జంగారెడ్డి నర్సింగ్ అనిత వనపర్తి బద్రీనాథ్ సర్పంచ్ లు మంచాల రవి రఘు రాంచందర్ నేనావత్ శాంతా రాజు నాయక్ రాణి శ్రీనునాయక్ జర్కోని రాజు ప్రకాష్ రెడ్డి చిందం జంగయ్య బొట్టు ప్రవీణ్ మహేందర్ యా దవ్ పున్నము రాము చందు సతీష్ చింతగింది వీరేష్ మరియు గ్రామపెద్దలు పాల్గొ న్నారు.



# ఆరుట్ల గ్రామంలో రాఖీపౌర్ణమి సందర్భంగా వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ కు రాఖీ కట్టిన సోదరి బండలేమూర్ మాజీ ఎంపీటీసీ హనుమంతుల సంతోష

**మంచాల వెలుతురు ఆగస్టు 28:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో రాఖీ పౌర్ణమి రక్షబంధన్ సందర్భంగా వైయస్సార్ మాధ గోని జంగయ్యగౌడ్ కు తనవివాసంలో రాఖీ కట్టిన సోదరి బండలేమూర్ గ్రామ మాజీ ఎంపిటి సి హనుమంతుల సంతోష ఈ సందర్భంగా వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ మాట్లాడుతూ అన్నాచెల్లెల అక్కచెల్లెళ్ల అనుబంధం ఎల్లకాలం విడిపోకుండా బంధాన్ని మర్చిపోకుండాఅనురా గంతో కలిసిమెలిసి ఉండడమే రక్షాబంధన్ రాఖీపౌర్ణమి అని.అన్నారు.



# ఏ క్షణాన ఏం జరుగుతుందో.. పొంగిపొర్లుతోన్న సరస్సు: నేపాల్‌లో హైటెన్షన్

హిమాలయదేశం నేపాల్‌కు వరదముప్పు పూర్తిగా తొలగిపోలేదు. ఆకస్మిక వరదలు వచ్చిన రెండు రోజుల తర్వాత టిబెట్ వైపున ఉన్న ఒక సరస్సు కట్టలు తెంచుకొని ప్రవహిస్తోందని నేపాల్ (Nepal) వెల్లడించింది. వరద ప్రభావిత ప్రాంతంలో సహాయక చర్యలు చేపడుతోన్న బృందాలు అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని హెచ్చరించింది.'టిబెట్ వైపున ఒక సరస్సు నుంచి నీరు పొంగిపొర్లుతోందనే సమాచారం ఉంది. సహాయక చర్యల్లో పాల్గొంటున్న బృందాలు, భద్రతా సిబ్బంది, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. అంతా సురక్షిత ప్రాంతానికి తరలివెళ్లాలి'' అని నేపాల్ పోలీసులు హెచ్చరించారు. సరస్సులో నీటి ప్రవాహం పెరుగుతోందని రసువా జిల్లా ఉన్నతాధికారి నరేంద్ర పరియార్ వెల్లడించారు. దీంతో స్థానికులు కొండ ప్రాంతాలవైపు తరలివెళ్తున్నారని తెలుస్తోంది.

**వరదల్లో కొట్టుకుపోతున్న మృతదేహాన్ని లాగి.. బంగారం**




**దొంగిలించి..!**

హిమానీనదం (గ్లేసియర్) విరిగిపడటం నేపాల్‌లో బుధవారం నాటి జల ప్రళయానికి కారణమైంది. ఆ విపత్తు వల్ల పేరుకుపోయిన పెద్ద రాళ్లు, బురద, మంచు, ఇతర శిథిలాలతో టిబెట్ వైపున ఒక సరస్సు ఏర్పడింది. అక్కడ నీటి పరిమాణం పెరగడంతో ప్రస్తుతం అది పొంగిపొర్లుతోంది. దీంతో చైనా (China) కూడా సహాయక చర్యలు నిలిపివేసింది. టిబెట్‌లో మళ్లీ వరదముప్పు పొంచి ఉండటంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పరిస్థితులను సమీక్షించారు.టిబెట్ సరిహద్దులోని భోటే కోషి నదీ ప్రవాహం మొదలయ్యే దగ్గర కొత్తగా ఓ సరస్సు ఏర్పడిందని నేపాల్‌కు చైనా ఇప్పటికే అలర్ట్ ఇచ్చింది. గురువారం ఉదయం నాటికి 20లక్షల క్యూబిక్ మీటర్ల నీటితో ఉన్న ఈ సరస్సులోకి.. మూడు రోజుల్లో మరో 30లక్షల క్యూ.మీ నీరు చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో అది తెగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

# విశ్వనగరం పేరిట హైదరాబాద్‌ను విషాద నగరంగా మార్చారు: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఫైర్

- తార్నాక డివిజన్‌లో మాదాల రాధాకృష్ణ ఆధ్వర్యంలో బీజేపీలో చేరిన పలువురు విద్యావంతులు, స్థానికులు.
- పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గారు.
- రాబోయే మూడు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తేనే కేంద్ర పథకాలు మరింత పారదర్శకంగా ప్రజలకు అందుతాయి.



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో అందుతున్న సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సమాజంలోని విద్యావంతులు, మేధావులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు తెలిపారు. తార్నాక డివిజన్‌లో శ్రీ మాదాల రాధాకృష్ణ గారి ఆధ్వర్యంలో పలువురు విద్యావంతులు, స్థానిక ప్రముఖులు బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు కాషాయ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను 'విశ్వనగరం' చేస్తామని గొప్పలు చెప్పి గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ కలిసి మహానగరాన్ని 'విషాద నగరం'గా మార్చేశాయని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జీహెచ్ఎంసీ పరిధిలో సరైన మౌలిక వసతులు లేక, అధ్వానపు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం కావడం, సమస్యలతో నగర ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతూ అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత, ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యంతో భాగ్యనగర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు.హైదరాబాద్ అభివృద్ధి ఒక్క భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని నగర ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాబోయే మూడు మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల్లో ప్రజలు బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ మూడు కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలిస్తే ప్రధాని నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అత్యంత పారదర్శకంగా నేరుగా ప్రజల వద్దకు చేరుతాయని శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాదాల రాధాకృష్ణతో పాటు పలువురు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాయదుర్గం భూములకు జాక్‌పాట్: ఎకరాకు రూ.269 కోట్ల రికార్డు ధర... ఇంత ధర పెట్టి కొనడానికి గల కారణాలు ఇవే!

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

హైదరాబాద్‌లోని రాయదుర్గం ప్రాంతంలో తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ (టీజీఐఐసీ) నిర్వహించిన తాజా భూముల వేలం భారీ స్పందనను లభించింది. రాయదుర్గంలోని 5.38 ఎకరాల విస్తీర్ణం కలిగిన ప్లాట్–పీ2ను ఎకరాకు రూ.269 కోట్ల ధరకు వేలం వేయగా... మొత్తం రూ.1,447.22 కోట్ల ఆదాయం లభించింది. ఇదే క్రమంలో గత వారం నిర్వహించిన ప్లాట్–పీ1 వేలం కూడా అత్యంత భారీ ధరను నమోదు చేసింది. 5.25 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ ప్లాట్ ఎకరాకు రూ.264 కోట్ల ధర పలకగా.. మొత్తం రూ.1,386 కోట్ల ఆదాయం వచ్చింది. ఇందులో వేలం విలువలో 25 శాతం మొత్తాన్ని తొలి దశ చెల్లింపుగా ఇప్పటికే ప్రభుత్వం అందుకుంది. తాజాగా నిర్వహించిన పీ2 వేలం ఫలితాన్ని గత వారం పీ1 వేలం ఫలితాన్ని కలిపి చూస్తే కేవలం 10.63 ఎకరాల భూమి ద్వారా టీజీఐఐసీకి ఏకంగా రూ.2,833.22 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ రెండు వేలాల్లో ఎకరాకు సగటున రూ.266.53 కోట్ల ధర లభించడం విశేషం.

### పెట్టుబడిదారుల నమ్మకానికి నిదర్శనం

కేవలం వారం రోజుల వ్యవధిలో నిర్వహించిన రెండు వేలాల్లోనూ ఎకరాకు రూ.260 కోట్లకు పైగా ధర పలకడం రాయదుర్గం ప్రాంతంపై పెట్టుబడిదారులలో ఉన్న బలమైన ఆసక్తికి అద్దం పడుతోంది. రాయదుర్గం కారిడార్‌పై ప్రముఖ డెవలపర్లు, పెట్టుబడిదారుల్లో ఉన్న విశ్వాసాన్ని ఈ ధరల వెల్లడి స్పష్టంగా చాటుతోంది.హైదరాబాద్ భవిష్యత్ వృద్ధి అవకాశాలపై పెట్టుబడిదారుల్లో బలమైన నమ్మకం ఉందని ఈ వేలం ఫలితాలు వెల్లడిస్తున్నాయి. విస్తరిస్తున్న వ్యాపార వ్యవస్థ, మెరుగైన మౌలిక వసతులు, రవాణా అనుసంధానం, దేశంలోని ప్రముఖ వ్యాపార–పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం... ఇవన్నీ రాయదుర్గం భూములకు భారీ డిమాండ్‌కు కారణమయ్యాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ పరిణామం హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత చురుకైన, ఆకర్షణీయమైన రియల్ ఎస్టేట్ మార్కెట్లలో ఒకటిగా మరోసారి నిలబెట్టిందని టీజీఐఐసీ వర్గాలు తెలిపాయి.

### ప్రజా ప్రభుత్వ విధానాలకు ప్రశంసలు

ఈ రికార్డు జరిగిన సందర్భంగా టీజీఐఐసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కే. శశాంక, ఐఏఎస్ మాట్లాడుతూ... హైదరాబాద్, తెలంగాణపై పెట్టుబడిదారుల విశ్వాసానికి తాజా వేలం బలమైన నిదర్శనమని అన్నారు. రాయదుర్గం ప్రాంతం అత్యుత్తమ వ్యాపార, పెట్టుబడి గమ్యస్థానంగా కొనసాగుతున్న విషయాన్ని ఈ వేలం మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు. వ్యూహాత్మకంగా కీలక ప్రాంతాల్లో ఉన్న భూములకు ఎంతటి డిమాండ్ ఉందో ఈ ధరలు స్పష్టం చేస్తున్నాయని చెప్పారు. పారదర్శకమైన, పోటీతో కూడిన వేలం ప్రక్రియ ద్వారా ప్రభుత్వ భూములకు ఉన్న విలువను గరిష్ఠ స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని శశాంక తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ప్రభుత్వ విధానాలు, నిరంతర మౌలిక వసతుల అభివృద్ధి ఈ విజయానికి దోహదపడ్డాయని టీజీఐఐసీ ఎండీ శశాంక పేర్కొన్నారు.



# నేడు సీలింగ్ భూముల పట్టాల పంపిణీ

- హాజరుకానున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నూతనకల్ ఆగస్టు 28(వెలుతురు )**



రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన సందర్భంగా నూతనకల్ మండల కేంద్రంలోని మర్రి సత్యనారాయణ రెడ్డి స్టేడియం సభా స్థలాన్ని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ శనివారం నాడు అనగా 29.08.2026 న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గార్లచే సీలింగ్ భూముల రైతులకు పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమం ఉన్నందున అట్టి సభను జయప్రదం చేయుట కొరకు తొమ్మిది మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ గత 70 సంవత్సరంల నుండి ఎర్రపహాడ్ దొరలు భూములు అమ్మి రైతుల కు పట్టాలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న గత ప్రభుత్వం 10 సంవత్సరలు రైతులను పట్టించుకోలేదు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతుల కష్టాలు తీర్చడానికి 979 మంది రైతు కుటుంబాలకి 1887 ఎకరాల భూమి పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం,భూ భారతి ధ్వారా రైతుల కష్టాలు తీర్చడం జరుగుతుంద అని వారు తెలియజేశారు.తదనంతరం జరగబోయే సభను అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రైతు కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసరావు, తభిత,ఎంపీడీవో సునీత మండల పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి పచ్చిపాల వెంకన్న యాదవ్ రేగటి రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాజ్ గోపాల్ రెడ్డి గారి నివాసంలో
# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**



అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధం, పరస్పర విశ్వాసానికి ప్రతీక అయిన రాఖీ పండుగను మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి నివాసం హైదరాబాద్ లో ఘనంగా జరుపుకున్నారు..తన నలుగురు సోదరీమణులు రాజ్ గోపాల్ రెడ్డికి రాఖీలు కట్టి ఆశీర్వదించారు.. తన అక్కల కుటుంభ సభ్యులతో సంప్రదాయ బద్దంగా జరుపుకున్న రాఖి పండుగలో తన మనుమరాలు వాన్య తో పాటు కలిసి రాఖీ కట్టించుకున్నారు..అనంతరం మునుగోడు నియోజకవర్గం తో పాటు వివిధ నియోజకవర్గాల నుండి వచ్చిన సోదరీమణులు రాజ్ గోపాల్ రెడ్డి గారికి రాఖీ కట్టి ఆశీర్వదించారు...కుటుంబ వ్యవస్థకు, భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు రాఖీ పౌర్ణమి ఎంతో ప్రాధాన్యత కలిగిన పండుగని, సోదరులు తమ సోదరీమణుల రక్షణ, గౌరవం, భద్రతకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని, సోదరీమణులు తమ కుటుంబాల్లో ప్రేమానురాగాలను మరింత పెంపొందించాలని ఆకాంక్షిం చారు.ఈ రాఖీ పౌర్ణమి ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆకాంక్షిస్తూ... మునుగోడు నియోజకవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు...



# రైలు ప్రయాణం చేస్తున్నారా?... ఈ పొరపాట్లు చేస్తే అడ్డంగా బుక్కైనట్లే!, అమలులోకి రైల్వేశాఖ కొత్త రూల్స్

దక్షిణ మధ్య వరుస సంచలన నిర్ణయాలతో దూసుకుపోతుంది. రైల్వేలు శుభ్రంగా ఉంచడం... ప్యాసింజర్స్‌కు మంచి వాతావరణంలో ప్రయాణ సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది.ఈ క్రమంలో ట్రైన్ల కోచ్ లోపల, రైల్వే స్టేషన్ ఫ్లాట్‌ఫామ్, ప్రాంగణంలో ఎక్కడిబడితే అక్కడ చెత్త వేసే ప్రయాణికులపై కొరడా ఝులిపించనుంది. భారీగానే ఫైన్లు వేయాలని నిర్ణయించింది. ఇలా నిర్ణయించిందో లేదో దక్షిణ మధ్య రైల్వే జోన్ వ్యాప్తంగా భారీ టికెట్ తనిఖీ డ్రైవ్‌ను చేపట్టింది. ఈ డ్రైవ్‌లో ఏకంగా దక్షిణ మధ్య రైల్వేకు భారీగా ఆదాయం సమకూర్చింది.గతంలో ఎన్నడూ లేని విధంగా అధికారులు ఫైన్ల మోత మోగించడంతో ప్రయాణికులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. చాలా మంది ప్రయాణికులు మంచి పనిచేస్తున్నారంటూ రైల్వేశాఖ నిర్ణయాన్ని ప్రశంసిస్తున్నారు.

**దక్షిణ మధ్య రైల్వే టికెట్ తనిఖీ డ్రైవ్**

దక్షిణ మధ్య రైల్వే వాణిజ్య విభాగం 24.08.26 నుండి 26.08.26 వరకు పండుగ / సెలవుల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, అనధికార ప్రయాణాలను అరికట్టడానికి మరియు నిజమైన ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి విస్తృతమైన టికెట్ తనిఖీ డ్రైవ్‌ను నిర్వహించింది. దక్షిణ మధ్య రైల్వే జోన్ మొత్తం అధికార పరిధిని కవర్ చేస్తూ ఈ టికెట్ తనిఖీ డ్రైవ్ నిర్వహించింది.ఈ డ్రైవ్ సమయంలో టికెట్ లేకుండా ప్రయాణించే ప్రయాణికులు, క్రమర



హిత ప్రయాణికులు , బుక్ చేయని లగేజీని తీసుకువెళ్లే ప్రయాణికులకు జరిమానా విధించడంపై దృష్టి సారించి, రైళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రైల్వే ప్రాంగణంలో ధూమపానం చేసే ప్రయాణికులు, రైల్వే ప్రాంగణంలో చెత్త వేసేవారు మరియు అనధికారిక వ్యాపారులకు జరిమానా విధించడంపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించి మరీ తనిఖీలు చేపట్టింది.

# అసెంబ్లీ సమావేశాలకు సిద్ధమవుతున్న తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

అసెంబ్లీ సమావేశాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అవుతోంది. వచ్చే నెల మొదటి వారంలో శాసనసభ సమావేశాలు ఉండే అవకాశం ఉంది. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రజా ప్రాముఖ్యత కలిగిన అంశాలపై ప్రశ్నలు ఇవ్వాలని ఎమ్మెల్యేలకు శాసనసభ కార్యదర్శి సూచించారు. సెప్టెంబర్ 2లోపు ఇవి అందించాలన్నారు. రూల్-39 ప్రకారం సభ్యులు అడిగే ప్రశ్నలకు సభలో మంత్రులు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. ముందస్తు ప్రశ్నలను సంబంధిత శాఖలకు పంపించి ప్రభుత్వం




సమాధానాలు సిద్ధం చేయనుంది. స్పీకర్ ఆదేశాల మేరకు శాసన సభ్యులకు కార్యదర్శి రేండ్ల తిరుపతి లేఖ రాశారు.

# చెరువులు కనుమరుగవడంతోనే నగరాల్లో వరదలు: హైడ్రా కమిషనర్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

నగరాల్లో వరదలు ముంచెత్తడానికి చెరువులు కనుమరుగవడమే ప్రధాన కారణమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. హైదరాబాద్‌లో 3, 4 సెంటీమీటర్ల వర్షం వచ్చినా రహదారులపైకి నీరు చేరుతోందని చెప్పారు. ఇక్కడ చెరువులు ఆక్రమణలకు గురవడంతోపాటు ఇన్‌లెట్లు సరిగ్గా లేవన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన 'అర్బన్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్' జాతీయ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. " దేశంలోని అనేక నగరాల్లో చెరువులు కబ్జాలకు గురవుతూ కనుమరుగవుతున్నాయి. ఢిల్లీలోని అనేక చెరువులు పార్కింగ్ యార్డులుగా మారాయి. హైడ్రా ద్వారా వస్తున్న మార్పులను గ్రహించి పశ్చిమ బెంగాల్ ఐఏఎస్ అధికారులు సంప్రదించారు. కోల్‌కతా నగరంలోనూ ఈ తరహా ఏజెన్సీ అవసరం ఉందని వారు పేర్కొన్నారు. తెలంగాణలో హైడ్రాను అడ్డుకునేందుకు ల్యాండ్ మాఫియాకు చెందిన వారు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వాటన్నింటినీ దాటుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. సామాజిక మాధ్యమాల్లో హైడ్రాపై అబద్ధాలు ప్రసారం చేస్తున్నారు. అనుమతి కలిగిన ఏ భవనాన్ని కూల్చే ప్రయత్నం జరగలేదు. కబ్జాలకు గురైన



ప్రభుత్వ భూములను చట్ట ప్రకారమే రక్షిస్తున్నాం. రెండేళ్లలో 3,350 ఎకరాల కబ్జాలకు గురైన భూమిని రక్షించాం. దాని విలువ సుమారు రూ.1.50 లక్షల కోట్లు ఉంటుంది'' అని రంగనాథ్ అన్నారు.

# జియో ఐపీవోకు సెబీ ఆమోదం...రూ. 37,700 కోట్లను సమీకరించాలని జియో ప్లాట్ ఫారమ్స్ లక్ష్యం

సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్నటువంటి జియో ప్లాట్ఫారం ఐపీఓ కు సెబి ఆమోదం తెలిపింది. దీంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఒక సరికొత్త అధ్యాయానికి తెరలేపేందుకు సిద్ధమవుతోంది. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీకి ఇది ఒక కీలక మైలురాయిగా వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఎట్టకేలకు ఎప్పుడెప్పుడు ఎదురు చూస్తూ వస్తున్న తరుణం రానే వచ్చింది. జియో ప్లాట్‌ఫారమ్స్ (Jio Platforms) ఐపీఓ (IPO) కోసం సెబీ (SEBI) ఆమోదం తెలిపడంతో రిలయన్స్ వర్గాల్లో ఆనందం నెలకొని ఉంది. ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా సుమారు రూ. 37,700 కోట్లను సమీకరించాలని జియో ప్లాట్ ఫారమ్స్ లక్ష్యంగా పెట్టుకుంది. దీని ఆధారంగా, కంపెనీ విలువ సుమారు రూ. 9.5 లక్షల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ స్థాయిలో ఐపీఓ వస్తే, ఇది భారతదేశంలోని అతిపెద్ద ఐపీఓలలో ఒకటిగా నిలిచే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సుమారు 3




బిలియన్ డాలర్ల ఇష్యూ పరిమాణంతో జియో ఐపీఓ ఇప్పటి వరకూ అత్యంత విలువైన ఐపీవోగా పేరుతెచ్చుకున్న హ్యుందాయ్ మోటార్ ఇండియా పబ్లిక్ ఇష్యూను అధిగమించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

**జియో ఐపీవోలోని ముఖ్యమైన అంశాలు ఇవే...**

జియో ప్లాట్‌ఫారమ్స్ ఐపీఓ పూర్తిగా కొత్త షేర్ల జారీని మాత్రమే కలిగి ఉంటుంది. ఇందులో గరిష్టంగా 27 కోట్ల కొత్త షేర్లు జారీ చేయనున్నారు. ఇందులో 'ఆఫర్ ఫర్ సేల్' భాగం ఉండదు; అంటే ఐపీఓ ద్వారా వచ్చే నిధులు నేరుగా కంపెనీకే ఉపయోగిస్తారు.

## అన్న చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ





- సోదర, సోదరీమణుల సందడితో ప్రతి ఇంటా సుఖ శాంతులు వెల్లివిరియాలి
- రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి ( రక్షాబంధన్) శుభాకాంక్షలు
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**





రక్షాబంధన్(రాఖీ పౌర్ణమి)పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని పలువురు సోదరీమణులు ఆత్మీయంగా కలసి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మంజుల గారు, గుర్రంపోడు మాజీ ఎంపీపీ మాధవి గారు, నారాయణపురం మాజీ జడ్పీటీసీ బుజ్జి గారు,పలువురు ఆత్మీయులు, తదితరులు మంత్రిగారికి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు .అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలు ఆత్మీయత, ఆప్యాయతల మధ్య జరిగాయి. సోదరీమణులు చూపిన ప్రేమాభిమానాలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.అన్న చెల్లెల్లు,అక్కా తమ్ముళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని,సోదర,సోదరీమణుల సందడితో ప్రతి ఇంటా సుఖ శాంతులు వెల్లివిరియాలనీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైభవంగా యజ్ఞోపవీత కార్యక్రమం

**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 28 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణ శివారులోని భక్త మార్కండేయ ఆలయంలో నూలు పౌర్ణమి సందర్భంగా యజ్ఞోపవీత కార్యక్రమాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుంచే పద్మశాలి కుల బాంధవులు,భక్తులు భక్త మార్కండేయ, చంద్రమౌళీశ్వర స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి అనంతరం యజ్ఞోపవీత ధారణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు,ఆలయ కమిటీ బాధ్యులు పౌర్ణమి విశిష్టతను భక్తులకు తెలియజేశారు. అనంతరం నాకు నీవు అండ నీకు నేను అండ అంటూ రాఖీలు కట్టుకున్నారు.



కార్యక్రమంలో పద్మశాలి కుల బంధువులు భక్తులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ

**మునుగోడు, ఆగస్టు 28( వెలుతురు):**

రక్షాబంధన్ వేడుకలు మునుగోడు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని సోదరీమణులు అన్నదమ్ములకు రాఖీలు కట్టి, తిలకం దిద్ది మిఠాయిలు తినిపించారు. అన్నదమ్ములు సోదరీమణులకు కానుకలు అందించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఉదయం నుంచే రాఖీ సందడి నెలకొంది. ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న పలువురు అన్నదమ్ములు స్వగ్రామాలకు చేరుకుని సోదరీమణులతో కలిసి పండుగ జరుపుకున్నారు. చిన్నారులు సైతం ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. రాఖీ కట్టే సమయంలో సోదరీమణులు అన్నదమ్ముల సుఖసంతోషాలను ఆకాంక్షించగా.. అన్నదమ్ములు వారి క్షేమాన్ని కోరుతూ బహుమతులు అందజేశారు. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలను పెంపొందించే రక్షాబంధన్‌ను ప్రజలు ఆనందంగా జరుపుకొన్నారు.



# తూప్రాన్ సుష్మా హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స

- 45 ఏళ్ల గిరిజన మహిళ కడుపులో 5 కిలోల కణితి తొలగింపు..
- రక్తహీనతతో ప్రాణాపాయ స్థితిలో ఉండగా విజయ వంతంగా ఆపరేషన్

**తూప్రాన్, వెలుతురు ఆగస్టు 28:**

తీవ్రమైన కడుపునొప్పి, నెలసరి సమయంలో అధిక రక్తస్రావంతో కొంతకాలంగా బాధపడుతున్న ఓ గిరిజన మహిళకు తూప్రాన్‌లోని సుష్మా హాస్పిటల్ వైద్యులు అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి కడుపులో ఉన్న భారీ కణితిని విజయవంతంగా తొలగించారు. సుమారు 5 కిలోల బరువున్న కణితిని శస్త్రచికిత్స ద్వారా తొలగించడంతో బాధితురాలు ప్రస్తుతం కోలు కుంటున్నట్లు వైద్యులు తెలిపారు.సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం సీతారాంపల్లి తండాకు చెందిన అజ్మీరా రమేష్ భార్య అజ్మీరా సజ్జి (45) గత కొంతకాలంగా నెలసరి సమయంలో అధిక రక్తస్రావంతో పాటు తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నారు. క్రమంగా ఆమె ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో కుటుంబ సభ్యులు వైద్యులను సంప్రదించారు.

**స్కానింగ్‌లో బయటపడిన భారీ కణితి**

ఈ నెల ఆగస్టు 21న స్కానింగ్ నిర్వహించగా, సజ్జి కడుపులో సుమారు 5 కిలోల బరువున్న భారీ కణితి ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కణితి కారణంగా ఆమెకు నెలసరి సమయంలో అధిక రక్తస్రావం జరుగుతుం డటంతో శరీరంలో రక్తం గణనీయంగా తగ్గిపోయింది. దీంతో ఆమె హిమోగ్లోబిన్ స్థాయి కేవలం 6 గ్రాములకు పడిపోయింది.తీవ్రమైన రక్తహీనత కారణంగా ఆమె ఎంతో నీరసంగా ఉండటంతో పాటు కళ్లుతి రగడం, ఆకలి లేకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నట్లు వైద్యులు గుర్తించారు. పరిస్థితిని అత్యవసరంగా పరిగణించిన వైద్య బృందం ముందుగా అవసరమైన వైద్య చర్యలు చేపట్టి బి పాజిటివ్ గ్రూపు రక్తాన్ని ఎక్కించి శస్త్రచికిత్సకు సిద్ధం చేసింది.

**నిష్ణాతులైన వైద్యుల ఆధ్వర్యంలో ఆపరేషన్**

స్కానింగ్ రిపోర్టులను నిశితంగా పరిశీలించిన అనంతరం ఆగస్టు 22న సుష్మా హాస్పిటల్‌లో నిష్ణాతులైన వైద్య బృందం శస్త్రచికిత్స నిర్వహించింది. కడుపులో ఇంత భారీ కణితి ఉండటాన్ని గుర్తించి, రోగి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి, అవసరమైన రక్తాన్ని అందుబాటులో ఉంచి, నిపుణుల బృందంతో శస్త్రచికిత్స చేయడం ద్వారా రోగికి మెరుగైన వైద్యం అందించగలిగామని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.

**సకాలంలో వైద్య పరీక్షలు అవసరం**



నెలసరి సమయంలో అధిక రక్తస్రావం, తరచూ కడుపునొప్పి, నీరసం, తల తిరగడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని వైద్యులు సూచిస్తున్నారు.సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా శరీరంలో ఏర్పడే సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తూప్రాన్‌లోని సుష్మా హాస్పిటల్‌లో నిష్ణాతులైన వైద్య బృందం ఆధ్వర్యంలో 5 కిలోల భారీ కణితిని విజయవంతంగా తొలగించడంతో రోగి కుటుంబ సభ్యులు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గైనకాలజిస్ట్స ర్జన్ డాక్టర్ హేమ్రాజ్ సింగ్, డాక్టర్ శ్రవణ్ కుమార్, అనస్తీషియా వైద్యులు డాక్టర్ తిరుపతి, డాక్టర్ ప్రదీప్ సింహ, డాక్టర్ సుష్మాదేవి నేతృత్వంలో వైద్య బృందం ఎంతో జాగ్రత్తగా శస్త్రచికిత్స చేసి కడుపులో ఉన్న సుమారు 5 కిలోల కణితిని విజయవంతంగా తొలగించింది. తీవ్రమైన రక్తహీనతతో ఉన్న రోగికి శస్త్రచికిత్స నిర్వహించడం వైద్య బృందానికి సవాల్‌గా ఉన్నప్పటికీ, ముందస్తు వైద్య ఏర్పాట్లు, నిపుణుల పర్యవేక్షణతో ఆపరేషన్ విజయవంతంగా పూర్తయింది.

**వైద్యుల సమన్వయంతో విజయవంతమైన చికిత్స**

ఈ ప్రత్యేక శస్త్రచికిత్స విజయవంతం కావడంలో వైద్యులతో పాటు ఆసుపత్రి సిబ్బంది సమన్వయం కీలకంగా నిలిచింది. 28వ తేదీ శుక్రవారం ఉదయం పేషెంట్ ఆరోగ్యంగా ఉండటం తో డిశ్చార్జి చేసినట్లు డాక్టర్ ప్రదీప్ సింహ తెలిపారు. శస్త్రచికిత్స సమయంలో స్టాఫ్ లక్ష్మి , ఆర్. సునీత, సందీప్, సుమన్, నవీన్, రజనీకాంత్ తదితరులు వైద్య బృందానికి సహకరించారు.

# డ్యూటీ డాక్టర్ ఎక్కడ? ప్రైవేట్ డాక్టర్ ఎందుకు?

- జహీరాబాద్ ఆస్పత్రి వ్యవహారంపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సీరియస్...
- కలెక్టర్, హెల్త్ సెక్రటరీతో మంత్రి దామోదర్ రాజనర్సింహ చర్చ...
- పునరావృతం కాకుండా చర్యలు.. బాధ్యులపై కఠిన చర్యలకు మంత్రి ఆదేశం...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తీవ్రంగా స్పందించారు. ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్ గైర్హాజరు కావడం.. ఆయన స్థానంలో ప్రైవేట్ డాక్టర్ విధులు నిర్వహించడం, వైద్యుల కొరతపై పలు పత్రికల్లో వచ్చిన వార్తా కథనాలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ వ్యవహారాన్ని మంత్రి తీవ్రంగా పరిగణించారు. జహీరాబాద్ ఏరియా



ఆస్పత్రిలో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డ్యూటీలో ఉండాల్సిన ప్రభుత్వ వైద్యుడు విధుల కు హాజరుకాకపోవడం, ఆయన స్థానంలో ప్రైవేట్ వైద్యుడు చికిత్స అందించడంపై పూర్తి వివరాలు సేకరించి బాధ్యులను గుర్తించాలని స్పష్టం చేశారు.ఈ ఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్. చొంగ్తుతో పాటు సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. ఆస్పత్రి నిర్వహణ, వైద్యుల హాజరు, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సమగ్రంగా సమీక్షిం చాలని సూచించారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో విధుల పట్ల నిర్లక్ష్యం, డ్యూటీకి గైర్హాజరు వంటి



అంశాలను ఏమాత్రం ఉపేక్షించబోమని మంత్రి స్పష్టం చేసినట్లు అధికారులు తెలిపారు. బాధ్యులుగా తేలిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆస్పత్రిలో వైద్యుల హాజరు, విధుల నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. జహీరాబాద్ ఏరియా ఆస్పత్రిలో వైద్యుల కొరతతో పాటు ఇతర సమస్యలను కూడా పరిశీలించి అవస రమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్‌కి రాఖీ కట్టిన కార్పొరేటర్ ఉమా రాణి

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 28:**

రక్షాబంధన్ వేడుకల సందర్భంగా శుక్రవారం రోజు కేంద్ర హోంశాఖ రాష్ట్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కార్పొరేటర్ గొట్టేముక్కుల ఉమా రాణి వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కి రాఖీ కట్టి, అన్నాచెల్లెళ్ల పవిత్ర బంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అన్నాచెల్లెళ్ల ఆప్యాయ తను చాటుతూ జరిగిన ఈ వేడుకలో ఉమా రాణి మంత్రికి తిలకం దిద్ది, ఘనంగా రాఖీ కట్టి స్వీట్ తినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని బండి సంజయ్‌కు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో మహిళల రక్షణ, భద్రతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ఈ సందర్భంగా వారు



కొద్దిసేపు ముచ్చటించారు.

# రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి

- బాధిత కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం చేసిన కే. ప్రసాద్‌రెడ్డి...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామ శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బేడంపేట్ గ్రామానికి చెందిన బ్యాగరీ రాచయ్య, ఆయన భార్య పద్మమ్మ మృతి చెందారు. ఈ ఘటనతో బేడంపేట్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దంపతుల మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీ రుమున్నీరుగా విలపించారు. ఈ విషాద ఘటనపై జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కే. ప్రసాద్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఆయన మృతుల కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. దంపతుల మృతికి గల పరిస్థితులను అడిగి తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**బాధిత కుటుంబానికి అండగా:**

మృతుల కుటుంబానికి తనవంతు సహాయంగా రూ.50,000 ఆర్థిక సాయాన్ని కే. ప్రసాద్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచయ్య దంపతుల మృతి ఎంతో బాధాకరమని అన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న దంపతులను కోల్పోవడం తీరని లోటని పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని, అవసరమైన సహాయ సహకారాలు



అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కే. ప్రసాద్‌రెడ్డి భరోసా ఇచ్చారు.

**పరామర్శించిన నాయకులు:**

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో బేడంపేట్ గ్రామ సర్పంచ్ దయానంద్ పటేల్, కోహిర్ మున్సిపల్ కౌన్సిలర్ శిరీష, సజ్జాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కే. మైసయ్య, బేడంపేట్ గ్రామ మాజీ సర్పంచ్ సుధాకర్ ఉన్నారు.

## హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**హుస్నాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి , వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి , వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళా సోదరీమణులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆప్యాయంగా ముచ్చటిస్తూ, వారిని పలకరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం మహిళా సోదరీమ ణులకు స్వీట్లు తినిపించి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీక అని అన్నారు. మహిళల భద్రత, గౌరవం, సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని



తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి కుటుంబంలో సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు మరింత బలపడాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.



# జహీరాబాద్‌లో ఘనంగా శ్రావణ ఉపాకర్మ వేడుకలు

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో శ్రావణ ఉపాకర్మ కార్యక్రమాన్ని బ్రాహ్మణ సంఘ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని స్థానిక హనుమాన్ మందిరంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నూతన యజ్ఞోపవీత (జంధ్యాల) ధారణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు, యువకులు, చిన్నారులు సంప్రదాయ బద్ధంగా దేవతలకు, మునులకు, పితృదేవతలకు



భక్తిశ్రద్ధలతో తర్పణాలు వదిలారు. అనంతరం సామూహిక గాయత్రీ మంత్ర జపం నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో జహీరాబాద్ మండల బ్రాహ్మణ సంఘ సేవా సమాఖ్య కమిటీ సభ్యులు, బ్రాహ్మణ సమాజ పెద్దలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# “నేను నీకు రక్ష- - - నువ్వు నాకు రక్ష”

- అన్నా–చెల్లెలు, అక్క–తమ్ముళ్ల అనురాగ బంధానికి ప్రతీక రక్షాబంధన్...
- BJYM మాజీ అసెంబ్లీ కన్వీనర్, నరేష్ పాటిల్...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

అన్నా–చెల్లెలు, అక్క–తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు, ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. రక్షాబంధన్ సందర్భంగా పల్లెలు, పట్టణాల్లో పండుగ వాతావరణం నెలకొంది. హిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని ప్రజలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ‘రక్ష’ అంటే సంరక్షణ అని అర్థం. సోదరి తన సోదరుడి చేతికి రాఖీ కట్టి, అతని సుఖసంతోషాలను కోరుతూ ఆశీర్వదించడం ఈ పండుగ ప్రత్యేకత.ఆడపడుచులు వివిధ ప్రాంతాల నుంచి తమ పుట్టింటికి చేరుకుని సోదరులకు ప్రేమతో రాఖీలు కట్టారు. సోదరులు తమ అక్కాచెల్లెళ్లకు నూతన వస్త్రాలు, బహుమతులు అందజేసి తమ ఆప్యాయతను చాటుకున్నారు. దీంతో ఇళ్లలో సందడి నెలకొంది.రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆదివారం నుంచే వివిధ ప్రాంతాల నుంచి ప్రయాణికులు స్వగ్రామాలకు తరలిరావడంతో రహదారులు, బస్టాండ్లు రద్దీగా మారాయి. రాఖీలు, స్వీట్లు, పండ్లు, బహుమతుల



కొనుగోళ్లతో మార్కెట్లు కిటకిటలాడాయి.ఈ సందర్భంగా BJYM మాజీ అసెంబ్లీ కన్వీనర్, నరేష్ పాటిల్ మాట్లాడుతూ రక్షాబంధన్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమ, నమ్మకం, బాధ్యత, రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఇలాంటి పండుగలు మన సంప్రదాయాలు, సంస్కృతిని భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

# శిశుగృహంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు..

- చిన్నారులతో రాఖీలు కట్టించుకున్న జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 28:**

కరీంనగర్ శిశుగృహంలోని చిన్నారులతో కలిసి జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులకు రాఖీలు కట్టించి, వారికి స్వయంగా మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ ప్రేమకు దూరంగా ఉన్న శిశుగృహ పిల్లల ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా సాగిన ఈ కార్యక్ర




మంలో చిన్నారులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి రాకతో పిల్లలంతా ఎంతో ఆనందంగా, సందడి చేస్తూ పండుగను జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో మిషన్ వాత్సల్య ప్రొటెక్షన్ ఆఫీసర్ పూదరి శాంత, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది సుందరగిరి సాయికిరణ్ గౌడ్, శిశుగృహ ఏఎన్ఎం మెట్టు రమాదేవి, కౌన్సిలర్ కీర్తి, శిశుగృహ ఆయాలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రి పొన్నం ప్రభాకర్





- మహిళా ప్రయాణికులతో ఆత్మీయంగా ముచ్చటించిన మంత్రి.. రాఖీలు కట్టిన మహిళా ప్రయాణికులు
- పందిళ్ల నుంచి హుస్నాబాద్ బస్‌స్టేషన్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటి వరకు రూ.12 వేల కోట్ల విలువైన ప్రయాణ సేవలు
- రాఖీ పౌర్ణమి సందర్భంగా దాదాపు 5 వేల ఆర్టీసీ బస్సుల నిర్వహణ

**హైదరాబాద్/హుస్నాబాద్ వెలుతురు ఆగస్టు 28:**
రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రానికి వెళ్తున్న క్రమంలో పందిళ్ల నుంచి హుస్నాబాద్ బస్‌స్టేషన్ వరకు సాధారణ ప్రయాణికులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా బస్సులోని మహిళా ప్రయాణికులు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రాఖీలు కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. మహిళా ప్రయాణికులు రాఖీలు కట్టడంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ప్రయాణికులను ఆత్మీయంగా పలకరిస్తూ వారి ప్రయాణ అనుభవాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

### పండుగ రోజున విధులు నిర్వహిస్తున్న డ్రైవర్, కండక్టర్లకు అభినందనలు

రాఖీ పౌర్ణమి వంటి పండుగ రోజుల్లో కూడా ప్రజలు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరేందుకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ రోజుల్లో కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల కోసం సేవలందిస్తున్న ఆర్టీసీ సిబ్బంది సేవలను అభినందించారు.

### మహిళలకు ఉచిత ప్రయాణం.. ఇప్పటివరకు రూ.12 వేల కోట్ల విలువైన సేవలు

ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మహిళలు సుమారు రూ.12 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని ఉచితంగా పొందారని పేర్కొన్నారు.మహాలక్ష్మి పథకం అమలుతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగిందని, పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా దాదాపు 5 వేల ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని మంత్రి వెల్లడించారు.

### సంక్షేమం, అభివృద్ధే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం

ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.ముఖ్యంగా మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారి ఆర్థిక సాధికారత, కుటుంబ ఆర్థిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల సంక్షేమం, సాధికారతకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి ప్రతి కుటుంబంలో సంతోషాన్ని, ఐక్యతను నింపాలని మంత్రి ఆకాంక్షించారు.

# అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉండే అనుబంధం ఎంతో ప్రత్యేకమైనది, పవిత్రమైనది



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**
అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉండే అనుబంధం ఎంతో ప్రత్యేకమైనది, పవిత్రమైనది. కాలం మారినా జీవితాంతం తోడుగా నిలిచే అపురూప బంధం ఇది... అక్కచెల్లెళ్లత తో హైదరాబాద్, మన్నే బోయిన కృష్ణ యాదవ్ టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సోఫిల్గు డా. రాంనగర్. మల్లాపూర్.. నివాసంలో రక్షా బంధన్ వేడుకల్లో పాల్గొన్న గారు. ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ గారు మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ సోదర–సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీక అన్నారు తో కలిసి రక్షాబంధన్ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, శాంతి, ఆరోగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏం గోపాల్ యాదవ్ మాజీ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్. ఎంబి విజయకుమార్ యాదవ్ రాష్ట్ర ఐఎన్ టియుసి .నాయకుడు జి భారతి. మారం పుష్పలత యాదవ్. జై వసంత యాదవ్ ఏం రేణుక యాదవ్. జ.అశోక్ బాబు యాదవ్.ఎం వినోద యాదవ్. ఏం పుష్పలత యాదవ్. ఎం బి దుర్గా మాధవి యాదవ్. మౌనిక యాదవ్ శివ. తనో కుమార్. తేజస్ కుమార్. పర్ణిక యాదవ్ పాల్గొనడం జరిగింది.

# ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు రాఖీ కట్టిన హిమాయత్ నగర్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామానుగౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**
రక్షాబంధన్ పండుగ వేడుకల సందర్భంగా ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ కి హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామానుగౌడ్ వారి నివాసంలో రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన బింద్య, సుజాత, అనూష, వీణ, ఫరీదా, కళ తదితరులు కూడా పాల్గొన్నారు. వారందరూ దానం నాగేందర్ కి రాఖీ లు కట్టి, ఆప్యాయంగా రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకను ఘనంగా జరుపుకున్నారు.



# అమెరికాలో చరిత్ర సృష్టించిన ప్రజ్ఞానంద..

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**
అమెరికాలోని సెయింట్ లూయిస్‌లో జరిగిన గ్రాండ్ చెస్ టూర్ టైటిల్‌ను సొంతం చేసుకుని చరిత్ర సృష్టించిన భారత చెస్ గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానందకు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక అభినందనలు తెలిపారు.అంతర్జాతీయ వేదికలపై భారత ఖ్యాతిని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పిన ప్రజ్ఞానంద విజయం దేశంలోని ప్రతి పౌరుడు గర్వించదగ్గ విషయమని సీఎం కొనియాడారు. ప్రజ్ఞానంద సాధించిన ఈ ఘనత రాబోయే తరాల క్రీడాకారులకు, యువతీయువకులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజ్ఞానంద మరిన్ని అద్భుతమైన విజయాలు సాధించి, దేశానికి మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# మై భారత్ రంగారెడ్డి ఆధ్వర్యంలో అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్, ఎల్‌బీ నగర్‌లో “ఖేలో ఇండియా డైలాగ్ – ఖేల్ కీ బాత్ పీఎం కే సాథ్” కార్యక్రమం




**రంగారెడ్డి, వెలుతురు 27 ఆగస్టు :**
జాతీయ క్రీడా దినోత్సవం–2026 సందర్భంగా మై భారత్, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఎల్‌బీ నగర్‌లోని అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో “ఖేలో ఇండియా డైలాగ్ – ఖేల్ కీ బాత్ పీఎం కే సాథ్” ప్రత్యక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ ప్రిన్సిపాల్ డా. నీతూ సచ్‌దేవా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మై భారత్ అధికారి శ్రీ యాదగిరి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ జాతీయ స్థాయి టెన్నిస్ క్రీడాకారిణి కుమారి శ్రావ్య శివాని చిలకలపూడి విద్యార్థులతో ముచ్చటించి, క్రీడల్లో రాణించేందుకు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నిరంతర సాధన ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ జి. సుధాకర్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.విద్యార్థులు, అధ్యాపకులు గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రత్యక్ష వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో క్రీడలను ప్రోత్సహించడం, క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, దేశంలో బలమైన క్రీడా వ్యవస్థను నిర్మించడం, యువత తమ జీవితంలో క్రీడలు మరియు ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాలను ప్రధాన మంత్రి సందేశం ప్రధానంగా ఉద్ఘాటించింది. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు, మానసిక స్థైర్యం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందిస్తాయని కార్యక్రమంలో వివరించారు. యువత శక్తిని సానుకూల దిశలో మళ్లించి వికసిత భారత్ @2047 లక్ష్య సాధనలో భాగస్వాములను చేయడంలో క్రీడల పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించారు.యువత మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకుని, స్వచ్ఛంద సేవ, అనుభవాధారిత అభ్యాసం, నాయకత్వం మరియు సామాజిక సేవకు సంబంధించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2027లో ఉత్సాహంగా పాల్గొని, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి తమ ఆలోచనలు, అభిప్రాయాలతో సహకరించాలని కోరారు.మై భారత్, రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి స్నేహల్ ద్యానేశ్వర్ బసుట్కర్ యువత క్రీడలు, ఫిట్‌నెస్‌ను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, మై భారత్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని వికసిత భారత్ @2047 లక్ష్య సాధనకు అర్థవంతమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మహిళా కాంగ్రెస్ తరపున రాఖీ శుభాకాంక్షలు





- డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్





**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**
రాఖీ పండుగ పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారిని, రాష్ట్ర రోడ్లు–భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని, మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ గారిని డా. రేఖ బోయలపల్లి మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గారి ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి రాఖీ కట్టి, ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు.ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న నాయకులందరూ ఆయురారోగ్యాలతో మరింత ఉన్నతంగా ప్రజాసేవ కొనసాగించాలని డా. రేఖ బోయలపల్లి ఆకాంక్షించారు.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు - పాల్గొన్న శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు అధ్యక్షతన, బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ ఆత్మీయ వేడుకల్లో బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు, మహిళా కార్యకర్తలు ఆయనకు ఆత్మీయంగా రాఖీలు కట్టి, పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మహేశ్వర్ రెడ్డి వారికి ఆశీస్సులు అందించి, బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల పవిత్ర అనుబంధానికి, అప్యాయతకు రాఖీ పౌర్ణమి నిలువెత్తు ప్రతీక అని పేర్కొన్నారు. మహిళల రక్షణ, వారి సాధికారత కోసం భారతీయ జనతా పార్టీ, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉన్నాయని స్పష్టం చేశారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, వారికి ప్రతి అడుగులో అండగా నిలవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో మహిళలకు పూర్తి భద్రత, గౌరవం కల్పించే దిశగా బీజేపీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, వారి హక్కుల పరిరక్షణలో ముందుంటుందని ఆయన ఉద్ఘాటించారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రెండు రోజుల ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల పర్యటన

- వికారాబాద్, జోగులాంబ, గద్వాల, మహబూబ్ నగర్ మరియు జడ్చర్ల రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనుల పరిశీలన.
- ఏకలవ్య గ్రామీణ వికాస ఫౌండేషన్, సిరి హాస్పిటల్ ప్రారంభోత్సవాలు మరియు 'మన్ కీ బాత్' కార్యక్రమంలో పాల్గొంటారు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**
28-8-26 హైదరాబాద్ కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి గారు ఈనెల 30, 31 తేదీలలో (ఆది, సోమవారం) రెండు రోజుల పాటు ఉమ్మడి రంగారెడ్డి మరియు మహబూబ్ నగర్ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు , పార్టీ సమావేశాలలో ఆయన పాల్గొ న నున్నారు.ఈ పర్యటనలో భాగంగా మొదట వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించి, వికారాబా ద్ జిల్లా జింగూ ర్తి గ్రామంలో తెలంగాణ ఏకల వ్య గ్రామీణ వికాస ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం స్థానిక కార్యకర్తలతో కలిసి 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షిస్తారు.అనంతరం తాండూరు పట్టణంలోని వీర శైవ కళ్యాణ మండపంలో జరిగే వికారాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడి బాధ్యతల స్వీకారణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ జోగులాంబ ఆలయంలో 'లైట్ అండ్ సౌండ్ షో' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.ఈ పర్యటనలో భాగంగా రెండవ రోజు సోమవారం ఉదయం అలంపూర్ జోగులాంబ



అమ్మవారిని ద ర్శిం చుకుంటారు. ఆ తర్వాత జోగులాంబ రైల్వే స్టేషన్ మరియు గద్వాల రైల్వే స్టేషన్‌లలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తారు. అనంతరం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిరి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్ర మంలో పాల్గొంటారు. అనం తరం మహబూ బ్‌నగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించి, మహబూబ్‌నగర్ పట్టణంలో జరిగే బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు , మండల అధ్యక్షుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరవుతారు. చివరగా మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల రైల్వే స్టేషన్‌ను పరిశీలిస్తారు.

# మనసులు గెలిచిన నాయకుడు సమ్మన్న...







- నిస్వార్ధ సేవకు అర్థం చెప్పిన రాఖీ బంధం..
- తోబుట్టువులు లేని లోటును తీర్చిన వందలాది మంది ఆడబిడ్డల ఆత్మీయ అనుబంధం!

కేసముద్రం, వెలుతురు ఆగస్టు 28: రాజకీయాలు, అధికారం, పదవులు... ఇవన్నీ తాత్కాలికం. కానీ మనుషుల నడుమ ఉండే ఆప్యాయత, పవిత్రమైన అనుబంధాలే శాశ్వతమని కేసముద్రం మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు, సమ్మయ్య గౌడ్ సమ్మి ఫౌండేషన్ అధినేత కేసముద్రం సమ్మయ్య గౌడ్ మరోసారి నిరూపించారు. దేవుడు సొంత రక్తసంబంధమైన అక్క చెల్లెళ్లను ఇవ్వలేదనే చిన్న వెలితి ఆయనలో ఉన్నా... ఊరంతా తన కుటుంబమే అనుకుని, దారిలో ఎదురయ్యే ఏ మహిళనైనా 'అక్కా బాగున్నావా.. చెల్లీ బాగున్నావా' అంటూ కంటికి రెప్పలా ఆప్యాయంగా పలకరించే ఆయన మహోన్నత వ్యక్తిత్వానికి, ఈ ఊరి ఆడపడుచులు అరుదైన నీరాజనం అర్పించారు.రాఖీ పౌర్ణమి వేడుకలకు రెండు రోజుల ముందే సమ్మయ్య గౌడ్ నివాసం ఒక ఆత్మీయ సాగరాన్ని తలపించింది. తమను సొంత అక్కచెల్లెళ్లలా భావించి ఆదరించే నాయకుడికి రాఖీ కట్టి తమ ప్రేమానురాగాలను చాటుకోవడానికి ఏకంగా వందలాది మంది ఆడబిడ్డలు ఒక్కసారిగా ఆయన గృహానికి తరలివచ్చారు. దారిన పోయే పరిచయాన్ని కూడా పవిత్రమైన బంధంగా మలచుకున్న ఒక నాయకుడి ఇంటి ముందర, వందలాది మంది మహిళలు వరుసకట్టి నిల్చున్న ఆ దృశ్యం కేసముద్రం చరిత్రలోనే" న భూతో న భవిష్యత్ "ఘట్టంగా నిలిచిపోయింది.

తనపై చూపించిన ఈ అపారమైన ప్రేమను చూసి సమ్మయ్య గౌడ్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఒకరా ఇద్దరా... వందల మంది ఆడపడుచులు వచ్చి చేతికి రాఖీలు కడుతుంటే, ఆ పవిత్రమైన బంధానికి ఆయన కళ్ల వెంట ఆనంద భాష్పాలు వరదలా పారాయి. తన ఆనందాన్ని తట్టుకోలేక, రాఖీ కట్టిన ప్రతి ఒక్క ఆడబిడ్డకు సమ్మయ్య గౌడ్ కన్నీళ్లతో పాదాభివందనం చేశారు. ఒక ప్రజాప్రతినిధి, సమాజంలో ఎంతో పేరున్న వ్యక్తి అయి ఉండి కూడా, వినయంతో ఒదిగిపోయి ప్రతీ అక్కాచెల్లి పాదాలను తాకి నమస్కరిస్తుంటే అక్కడున్న ఆడపడుచుల గుండెలు ద్రవించిపోయాయి..సొంత అక్కచెల్లెళ్లు లేరనే బాధ నా జీవితంలో ఎప్పుడూ ఉండేది. కానీ ఈ రోజు నా కళ్లముందు ఉన్న ఇన్ని వందలమంది మంది ఆడబిడ్డలను చూస్తుంటే ఆ భగవంతుడు నాకు లోకంలో ఉన్న ఐశ్వర్యమంతా ఇచ్చాడనిపిస్తోంది. మీరు నాపై చూపించిన ఈ ప్రేమానురాగాలకు నేను జన్మజన్మలకీ రుణపడి ఉంటాను. మీ అన్నగా, తమ్ముడిగా ఏ కష్టం వచ్చినా ప్రతీ ఆడబిడ్డకు ముందువరుసలో అండగా నిలబడతాను. సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా మహిళా సాధికారతకు, పేద అక్కచెల్లెళ్ల విద్య, ఆరోగ్య రక్షణకు నా శ్వాస ఉన్నంత వరకు కృషి చేస్తాను అని చేమర్చిన కళ్ళతో రక్షాబంధన్ కట్టిన ఆడబిడ్డలకు మాటిచ్చారు కాంగ్రెస్ నూతన అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు .." అధికార బలం, ధన బలంతో మనుషులను సంపాదించుకోవడం చాలా సులభం. కానీ ఎలాంటి స్వార్థం లేకుండా వందలాది మంది ఆడపడుచుల ఆశీస్సులు పొంది, వారి గుండెల్లో అన్నగా స్థానం సంపాదించుకోవడం కేవలం సమ్మయ్య గౌడ్ లాంటి మచ్చలేని వ్యక్తిత్వానికే సాధ్యమని స్థానికులు కొనియాడారు. ఈ రక్షాబంధన్



మండలంలో మానుకోట జిల్లాలో మరొక్కమారు అన్నచెల్లెల బంధానికి అద్దం పట్టిందని స్థానికులు కొనియాడారు.



















# మహిళా సాధికారతకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది..

- మహిళా వ్యతిరేక పార్టీలే కాంగ్రెస్, 'ఇండియా' కూటమి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు
- ఘనంగా బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో 'రక్షాబంధన్' వేడుకలు
- "నీకు నేను రక్ష.. నాకు మీరు రక్ష.. మనమిద్దరం కలిసి దేశానికి, ధర్మానికి రక్ష" అనేదే రక్షాబంధన్ అసలైన సందేశం: ఎన్. రామచందర్ రావు
- ఉజ్వల ద్వారా పొగలేని వంటిళ్లు, మాతృ వందనతో గర్భిణులకు అండ, నారీ శక్తి వందన్ అధినియం ద్వారా మహిళలకు 33% రిజర్వేషన్లు అందించిన ప్రధాని మోదీ
- పార్లమెంటులో చారిత్రాత్మక 33% మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పచ్చి మహిళా వ్యతిరేకులు
- ఇటలీ ప్రధాని మెలోనీని కించపరచడం నుంచి రాష్ట్రపతి ముర్ము గారి వరకు మహిళలను అవమానించడమే కాంగ్రెస్ నైజం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి గారి అధ్యక్షతన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రామచందర్ రావు గారు పాల్గొని ప్రసంగించారు.భారతీయ సనాతన సంస్కృతిలో అన్నా-చెల్లెలు, అక్కా-తమ్ముళ్ల పవిత్ర అనుబంధానికి రక్షాబంధన్ ప్రతీక అని శ్రీ ఎన్. రామచందర్ రావు పేర్కొన్నారు. ప్రాచీన కాలంలో యుద్ధ రంగానికి వెళ్లే సైనికులకు మహిళలు రక్షాబంధన్ కట్టి వారి భద్రతను, విజయాన్ని కాంక్షించే గొప్ప సంప్రదాయం మన దేశంలో ఉందని గుర్తుచేశారు. నేటికీ సరిహద్దుల్లో కాపలా కాస్తున్న సైనికులకు దేశవ్యాప్తంగా మహిళా సోదరీమణులు రాఖీలు కడుతున్నారని తెలిపారు. ★★"నీకు నేను రక్ష.. నాకు మీరు రక్ష.. మనమిద్దరం కలిసి ఈ దేశానికి, ధర్మానికి రక్ష" అనే ఉన్నతమైన భావనే రక్షాబంధన్ పండుగలోని అసలైన పరమార్థమని ఆయన స్పష్టం చేశారు.నరేంద్ర మోదీ గారు ప్రధానమంత్రి అయిన తర్వాత మహిళా సంక్షేమం, సాధికారతకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చారని కొనియాడారు. పొగచూరిన వంటిళ్లలో బాధపడుతున్న కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆరోగ్యం కోసం 'పీఎం ఉజ్వల యోజన' ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లను అందించారని తెలిపారు. గర్భిణులు, బాలింతల పోషణ, ఆరోగ్య భద్రత కోసం 'ప్రధానమంత్రి మాతృ వందన యోజన' ద్వారా ఆర్థిక భరోసా కల్పించారన్నారు. అంతేకాకుండా, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళల రాజకీయ హక్కులను నెరవేరుస్తూ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక 'నారీ శక్తి వందన్ అధినియం' చట్టాన్ని పార్లమెంటులో మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిందని గుర్తుచేశారు. అయితే, ప్రధాని నరేంద్ర మోదీ గారు పార్లమెంటులో ఈ చారిత్రాత్మక 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టాన్ని తీసుకువస్తే... కాంగ్రెస్ మరియు 'ఇండియా' కూటమి పార్టీలు అడుగడుగునా అడ్డుకునేందుకు ప్రయత్నించాయని ఆయన మండిపడ్డారు. మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం దక్కకుండా అడ్డంకులు సృష్టించిన కాంగ్రెస్, ఇండి కూటమి పార్టీలు పచ్చి మహిళా వ్యతిరేక పార్టీలని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో పాటు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ డీలిమిటేషన్‌ను అడ్డుకుంటూ సీట్లు పెరగకుండా కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగి స్థానాలు పెరిగితేనే ఎస్సీ, ఎస్టీ మహిళలకు సైతం అధిక సంఖ్యలో సీట్లు, రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తాయని స్పష్టం చేశారు. సీట్ల పెంపును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ మరియు పేద మహిళల ఎదుగుదలను అడ్డుకుంటోందని ఆరోపించారు. మహిళలను గౌరవించే సంస్కృతి భారత సమాజానిదని, కానీ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మాత్రం నిరంతరం మహిళలను కించపరిచేలా దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంతర్జాతీయ వేదికలపై విదేశీ దౌత్య సంబంధాల కోసం వెళ్లినప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ గారు స్నేహపూర్వక దేశమైన ఇటలీ మహిళా ప్రధాని జార్జియా మెలోనీకి ఇచ్చిన గౌరవపూర్వక ఆలింగనాన్ని సైతం కాంగ్రెస్ వేదికపై రాహుల్ గాంధీ వక్రీకరించారని మండిపడ్డారు.



పార్టీ వేదికపై ఉన్న నేతతో కలిసి మోదీ గారి ఆలింగనాన్ని వెకిలిగా ప్రదర్శిస్తూ, ఒక మహిళా ప్రధానిని అవమానించేలా, స్త్రీ ద్వేషపూరిత ధోరణితో ప్రవర్తించడం రాహుల్ గాంధీ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నటి కంగనా రనౌత్‌ను అభ్యర్థిగా ప్రకటించినప్పుడు, అలాగే దేశంలోనే తొలి గిరిజన మహిళ శ్రీమతి ద్రౌపది ముర్ము గారిని రాష్ట్రపతిగా నిలబెట్టినప్పుడు కాంగ్రెస్ నాయకులు చేసిన అవమానకర వ్యాఖ్యలను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని గుర్తుచేశారు. బయటకొచ్చి 'పితృస్వామ్య వ్యవస్థ' (Patriarchy) అంటూ ఉపన్యాసాలు చెప్పే రాహుల్ గాంధీ, బహిరంగంగా ఇలాంటి అసభ్యకర ప్రవర్తనతో మహిళలను కించపరచడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు.తెలంగాణలోని మహిళా లోకానికి భారతీయ జనతా పార్టీ ఎల్లవేళలా రక్షణగా, తోడుగా ఉంటుందని, మహిళల ఆత్మగౌరవాన్ని, హక్కులను, దేశాన్ని, ధర్మాన్ని కాపాడుకోవడానికి అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాళ్లు మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారికి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రామచందర్ రావు గారికి, బీజేపీ శాసనసభా పక్ష నేత (BJPLP Leader) శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారికి, ఎమ్మెల్యే శ్రీ పైడి రాకేష్ రెడ్డి గారికి ఘనంగా రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర పదాధికారులు, మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల కష్టార్జితాన్ని దోచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం: బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ ఆగ్రహం

- గతంలో BRS విధ్వంసం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ నిలువునా ముంచుతోంది!
- సింగరేణి నుంచి రూ. 55,000 కోట్ల బకాయిలు వాడుకుంటూ సంస్థను దివాలా తీయిస్తారా?
- కార్మికుల కష్టం తెలియాలంటే రేవంత్ రెడ్డి గనిలోకి వెళ్లి తట్టలో బొగ్గు మోయాలి!
- సింగరేణిని కాపాడింది నాటి వాజ్‌పేయి, నేటి మోదీ ప్రభుత్వాలే: రూ. 1.95 లక్షల కోట్ల వ్యాపారాన్ని కల్పించిన కేంద్రం.

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

తెలంగాణ ప్రజల జీవనాడి, లక్షలాది కార్మిక కుటుంబాల ఆధారమైన సింగరేణి సంస్థను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, ఆర్థికంగా దివాలా తీయిస్తోందని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి శ్రీ ఎస్. కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సింగరేణిని దోపిడీకి అడ్డాగా మార్చితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం తీసిపోని రీతిలో సంస్థను నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు.

**ఎస్. కుమార్ మీడియాతో మాట్లాడిన ముఖ్యాంశాలు:**

**సింగరేణిపై కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల తీరని ద్రోహం:**

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ, అనాలోచిత విధానాల వల్లే సింగరేణి సంస్థ భారీ నష్టాల్లో కూరుకుపోయి BIFR (బోర్డ్ ఫర్ ఇండస్ట్రియల్ అండ్ ఫైనాన్షియల్ రీకన్‌స్ట్రక్షన్) పరిధిలోకి వెళ్లి మూసివేత దశకు చేరుకుంది. నాటి ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి గారు చొరవ తీసుకుని మారటోరియం సదుపాయం, ఆర్థిక ప్యాకేజీ అందించి సింగరేణికి పునర్జీవం పోశారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికులు అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో ఓపెన్‌కాస్ట్‌లను రద్దు చేస్తామని, ప్రైవేటీకరణ జరగనివ్వబోమని గనిగనికీ తిరిగి హామీలిచ్చిన నాటి కేసీఆర్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చాక సింగరేణిని దోచుకోవడమే కాకుండా గనులను ప్రైవేటు శక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేసింది. ఎన్నికల వేళ శిలాఫలకాలు వేసి ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేక పోయింది.

**రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కార్మికుల శ్రమ తెలుసా?**

ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, కాళ్లు చేతులు తెగినా రక్తాన్ని, చెమటను ధారపోసి భూగర్భంలో బొగ్గు తీసే కార్మికుల శ్రమతో సింగరేణి నిలబడింది. గత ప్రభుత్వం సింగరేణి నుంచి సుమారు రూ. 20,000 కోట్లను దారిమళ్లించగా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ బకాయిల దోపిడీ ఏకంగా రూ. 55,000 కోట్లకు★ చేరింది. ఎవరి సొమ్మని మీరు కార్మికుల శ్రమను దారిమళ్లిస్తున్నారు? అని కుమార్ ప్రశ్నించారు. పరిపాలనా చేతకాక, ఆర్థిక వనరులపై పట్టు లేక రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని నిలువునా ముంచుతోందని, కనీసం కార్మికులకు జీతాలు చెల్లించాలన్నా అప్పులు, వడ్డీలు తేవాల్సిన దుస్థితికి



సంస్థను నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల బాధలు తెలియాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గనిలోకి దిగి, రెండు తట్టల బొగ్గును ఎత్తి, నడిచి పైకి రావాలని సవాల్ విసిరారు.

**సింగరేణికి కొండంత అండగా కేంద్ర ప్రభుత్వం - కిషన్ రెడ్డి గారి విశేష కృషి:**

కేంద్రంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారు పనిచేస్తూ సింగరేణి రక్షణకు నిరంతరం పాటుపడుతున్నారని కుమార్ పేర్కొన్నారు.

- కేంద్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణికి సుమారు *రూ. 1.95 లక్షల కోట్ల ఆదాయం, వ్యాపార అవకాశాలు* చేకూరాయి.
- ఒడిశాలోని ప్రతిష్టాత్మకమైన నైనీ కోల్ బ్లాక్ (Naini Block) అటవీ, పర్యావరణ అనుమతులను కేంద్ర ప్రభుత్వం మరియు ఒడిశాలోని బిజెపి ప్రభుత్వం సమన్వయంతో వేగవంతం చేయించింది. కిషన్ రెడ్డి గారు స్వయంగా ఒడిశా వెళ్లి ఈ సమస్యలను పరిష్కరించారు.
- తాడిచెర్ల బొగ్గు బ్లాక్* న్యాయపరమైన చిక్కులను అధిగమించి సింగరేణికే దక్కేలా కేంద్రం చొరవ చూపింది.
- మణుగూరు PKOC-2* ఓపెన్‌కాస్ట్ పెండింగ్ సమస్యలను కేంద్రం వెంటనే క్లియర్ చేసింది.
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు అప్పగించిన *కోయగూడెం బ్లాక్-3*ని తిరిగి సింగరేణి సంస్థకే అప్పగించేలా కిషన్ రెడ్డి గారు చర్యలు తీసుకున్నారు.

తెలంగాణలోని ఏకైక ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడటానికి నిరంతరం శ్రమిస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారికి, కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ గారికి, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ రాంచందర్ రావు గారికి, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు, ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసి సంస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి రాఖీ కట్టి మంత్రి కొండా సురేఖ

- ప్రపంచవ్యాప్తంగా రాఖీ పండుగను జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు
- అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 28:**

రాఖీ పండుగ పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారు ప్రపంచవ్యాప్తంగా రాఖీ పండుగను జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ప్రతి సంవత్సరం కడుతున్నట్లే ఈ సంవత్సరం కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తాను రాఖీ కట్టినట్లు మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరుసగా మూడోసారి రాఖీ కట్టడం జరిగిందని, గత మూడు సంవత్సరాలుగా రాఖీ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి, వారి మనవడికి కూడా రాఖీ కడుతున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై రాష్ట్రంలోని ఆడపడుచులందరి



దీవెనలు, ఆశీస్సులు ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజలకు మంచి సుపరిపాలన అందించేందుకు ముఖ్యమంత్రి గారికి మరింత శక్తి, యుక్తి కలగాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆశీర్వాదాలు కూడా తెలంగాణలోని ఆడపడుచులందరిపై ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. తాను తెలంగాణ ఆడపడుచునని, తెలంగాణలోని ప్రతి కుటుంబం తనను వారి కుటుంబ సభ్యురాలిగా ఆదరిస్తుందని మంత్రి సురేఖ తెలిపారు. అందరి ఆడపడుచుల తరపున ఈ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ళు, అక్కాతమ్ముళ్ల అనుబంధాన్ని మరింత బలోపేతం ని కోరుకుంటున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు.

# నూలు పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల జిల్లా వెలుతురు ఆగస్టు 28:**

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ..నూలు పౌర్ణమి పద్మశాలీల ఆత్మీయ, ఆధ్యాత్మిక పండుగ నూలుపౌర్ణమి పండుగ చేనేత కార్మికులు, పద్మశాలీ సమాజానికి ఎంతో విశిష్టమైన పండుగ. భక్త మార్కండేయ స్వామి ఆశీస్సులతో పద్మశాలీలు ఈ పండుగను ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించుకుంటారు. ఈరోజు జంజనం వేసుకునే రోజు నేత కార్మికులు నేసిన వస్తువులు ఉపయోగించేలా ప్రభుత్వ కార్యక్రమాలకు చేనేత వస్త్రాలు ఉపయోగించేలా చర్యలు తీసుకుంటున్నాం..


**సిరిసిల్ల చేనేత సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..**

చేనేత వృత్తితో విడదీయరాని అనుబంధం కలిగిన నూలు పవిత్రతకు, ఐక్యతకు, శుభానికి ప్రతీకగా భావించబడుతుంది. నూలుపౌర్ణమి సందర్భంగా మహిళలు, చేనేత కుటుంబాల సభ్యులు పవిత్రమైన నూలుతో తయారు చేసిన నూలు కంకణాలను రక్షా కవచంగా ధరించడం ఆనవాయితీగా వస్తోంది.చేనేతకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు కలిగిన సిరిసిల్లలో నూలుపౌర్ణమి వేడుకలకు మరింత ప్రత్యేకత ఉంది. పురాణకాలం నుంచి కొనసాగుతున్న సంప్రదాయాలను కాపాడుతూ పద్మశాలీ సంఘాలు, చేనేత కార్మికులు ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఇదే రోజున మంత్రోచ్చారణల మధ్య నూతన యజ్ఞోపవీతం (జంధ్యం) ధరించే ఉపాకర్మ కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం ఆనవాయితీ. ఆధ్యాత్మికత, సంప్రదాయం, చేనేత సంస్కృతి కలగలిసిన నూలుపౌర్ణమి పండుగ పద్మశాలీ సమాజానికి ప్రత్యేకమైన గుర్తింపును కలిగిస్తోంది. పట్టణ పద్మశాలీ



సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ, భక్తి కార్యక్రమాలు, శోభాయాత్రలు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్త మార్కండేయ స్వామిని స్మరించుకుంటారు.చేనేత కళాకారుల జీవనంతో, పద్మశాలీ సమాజ సంప్రదాయాలతో ముడిపడిన నూలుపౌర్ణమి పండుగను ఘనంగా నిర్వహించడం ద్వారా మన వారసత్వాన్ని, సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.ఈ సందర్భంగా సిరిసిల్లలోని పద్మశాలీ సోదర, సోదరీమణులకు , చేనేత కార్మికకుటుంబాలకు నూలుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భక్త మార్కండేయ స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్న..




జనసేన
తెలంగాణ
JANASENA
TELANGANA
తెలంగాణ జనసేన పార్టీ
అధికార ప్రతినిధిగా
బాధ్యతలు ఇచ్చి గౌరవించిన
జనసేన పార్టీ అధినేత
శ్రీ పవన్ కళ్యాణ్ గారికి
మరియు
తెలంగాణ జనసేన పార్టీ
సభ్యులకు
ప్రత్యేక ధన్యవాదాలు 🙏
మీ నమ్మకం... మీ ప్రేమ...
మీ సహకారం... నా బలం...
జనసేన సిద్ధాంతాల కోసం,
తెలంగాణ ప్రజల కోసం
నిరంతరం పనిచేస్తాను.
జై జనసేన
జై తెలంగాణ
భారత్ మాతాకీ జై
హైందవి రెడ్డి పందెం
తెలంగాణ జనసేన పార్టీ అధికార ప్రతినిధి

# ⚠ Be Aware ⚠

## GIG WORKERS, WOMEN, STUDENTS & SENIORS

**READ & SHARE THIS - SAVE LIVES**

### 5 MINORS ASSAULT DRIVER, ASK FOR GANJA, BOOKED

- **Five minors were booked by Basheerabad Police** after a ride-hailing app driver was assaulted.
- They demanded **Ganja (marijuana)** and, when he refused, attacked him.
- Akash, the driver, told police the group surrounded him, blocked his escape and entered the premises with sticks.
- The minors assaulted him, threatened harm to his family and broke his beer bottles.
- Unable to stand the attack, he ran to a nearby room and closed the door.
- The youths chased him and continued attacking him with wooden sticks.
- A case was registered under Sections 106(1) for rash and negligent driving and Section 105 of BNS.
- Audi autorickshaw near Inorbit Mall, Kukatpally, was traced.
- Accused minors were apprehended and booked under relevant sections of the law.

*Source: Chronicle Newspaper, 2021*

### WHAT WE LEARN

- Drug abuse leads to violence and criminal behavior.
- Stay alert. Do not engage in arguments.
- Report incidents immediately.
- Together we can build a safe & drug free community.

### TOLL FREE NUMBERS

| | |
|---|---|
| 112 | All Purpose Emergency |
| 1908 | EAGLE Telangana (Anti Drugs) |
| 14446 | Drug Abuse / Nasha Mukt Abhiyaan |
| 14416 | TeleManas Mental Wellness Helpline |
| 1930 | Cyber Crime Helpline |



### SAFETY STICKERS - STICK & STAY SAFE!

Make Stickers Out Of These For All Organizations & Communities

SAY NO TO DRUGS | STAY ALERT STAY SAFE | REPORT SUSPICIOUS ACTIVITY | TOGETHER FOR A DRUG FREE SOCIETY

TO CONDUCT **DRUG ABUSE AWARENESS PROGRAMS**
Contact Ashwin
98491 94366

S9 JOB SHARING
Connecting Opportunities, Empowering Communities
www.s9jobsharing.in

Ashwin Kumar
UFERWAS team
98491 94366
UFERWAS COMMUNITY
United For Empowerment, Rights, Welfare And Safety

SHARE • STICK • SPREAD AWARENESS • SAVE LIVES  A DRUG FREE COMMUNITY IS A SAFE COMMUNITY

---

**DAY 600**
ONE CITY. ONE DEMAND. ZERO APPROVAL.

# HYDERABAD METRO PHASE-II APPROVE NOW.

METRO IS THE IMMEDIATE NEED. BALANCED DEVELOPMENT IS THE PERMANENT SOLUTION.

- Hyderabad generates over ₹1 LAKH CRORE in taxes every year.
- IT, Pharma, GCC, Aerospace & AI Hub – Global giants choose us.
- Yet we live in permanent traffic gridlock.
- Only world-class mass public transport can solve this.

### HYDERABAD'S REALITY

- Pain today: Madhapur – Gachibowli – Kondapur.
- Tomorrow: Kokapet, Neopolis, Tellapur, Nallagandla, Bachupally, Kompally, Medchal, Patancheru, Shamirpet and the entire ORR growth belt.
- Roads cannot solve this.
- Flyovers cannot solve this.
- Only world-class mass public transport can.

### HYDERABAD METRO PHASE-II

**122.5 KM | ₹38,590 CRORE**

SEVEN CORRIDORS – NON-NEGOTIABLE

| | | |
|---|---|---|
| 1 | Nagole – Airport | 36.7 km |
| 2 | Raidurg – Kokapet | 11.6 km |
| 3 | MGBS – Chandrayangutta | 7.5 km |
| 4 | LB Nagar – Hayathnagar | 13.0 km |
| 5 | Miyapur – Patancheru | 23.0 km |
| 6 | JBS – Medchal | 15.0 km |
| 7 | JBS – Shamirpet | 15.7 km |

THE FULL NETWORK IS ESSENTIAL. PART APPROVAL MEANS PART SOLUTION.

### THE LESSON FROM OUR PAST

- In the 80s, townships like BHEL, Patancheru, ECIL, Dilsukhnagar, Secunderabad were self-sufficient.
- People travelled shorter distances. Life was simpler.
- Post-2000: Concentrated development on the right side of Begumpet – Banjara Hills, Jubilee Hills, Ameerpet, Kukatpally, HITEC City, Gachibowli, Financial District.
- Jobs moved in one direction. People followed. Real estate boomed. Traffic exploded.
- We solved symptoms, not the disease.

### THE STATE HAS DONE ITS DUTY

- ✓ DPRs submitted.
- ✓ Cabinet approval granted.
- ✓ Phase-I taken over.
- ✓ Land and funds committed.

WHAT REMAINS: FINAL CENTRAL APPROVAL AND IRFC REFINANCING.

### INTEGRATED MOBILITY IS THE KEY

- Seamlessly connect Metro, MMTS, buses, railway stations & airports.
- One ticket. One network. One journey.
- Adequate parking at Metro, airports, railway stations & bus stands – and it should be FREE.
- Last-mile connectivity, feeder buses, cycling infrastructure & pedestrian-friendly access.
- Integrate airports: Begumpet (Domestic), Shamshabad (International). Start airports at Warangal & Khammam.

### DISTRIBUTED DEVELOPMENT IS THE SOLUTION

- Stop forcing every job to Cyberabad.
- Create strong economic hubs across Telangana and Andhra Pradesh:
  Kurnool | Machilipatnam | Kakinada | Nellore | Srikakulam | Chittoor | Bapatla | Warangal | Karimnagar | Vijayawada | Vishakapatnam & more.
- Promote PURA – Providing Urban Amenities in Rural Areas.
- Empower rural entrepreneurship & rural tourism.

### GOVERNANCE & ACCOUNTABILITY MUST IMPROVE

**TRANSPARENCY**
- Publish property tax defaulters list.
- Publish civic data, project status & land utilisation.

**ACCOUNTABILITY**
- Clear roles for GHMC, HMDA & other agencies.
- No more citizens caught between departments.

**CITIZEN FIRST**
- Development is not about towers.
- It is about quality of life for the ordinary citizen.

**SUSTAINABLE GROWTH**
- Protect water, open spaces & environment.
- Vertical growth must match infrastructure capacity.

### THIS IS NOT A FAVOUR. THIS IS OUR RIGHT.

- Equal treatment is a constitutional promise.
- Hyderabad's productivity drives India's growth.
- Every hour wasted in traffic is an hour stolen from India.

UNIFORM. EQUITABLE. ACCOUNTABLE. DEVELOPMENT.

## APPROVE METRO PHASE-II.

INTEGRATE OUR TRANSPORT SYSTEMS. | DISTRIBUTE OUR ECONOMIC GROWTH. | STRENGTHEN OUR REGIONAL CITIES. | EMPOWER OUR PEOPLE. BUILD OUR INDIA.

GALLI BOLE PHASE 2 METRO. DELHI BOLO PHASE 2 METRO.

STRONG METRO. STRONG HYDERABAD. STRONG INDIA.

JOIN THE FIGHT. RAISE THE VOICE. STAND WITH HYDERABAD.

#HyderabadMetro

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com